Follow: @ANNTELUGU
ANN తెలుగు
27-08-2025
# మహా పత్రిక
బుధవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 264 పేజీలు-08 వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM

మహా పత్రిక పాఠకులకు, ప్రకటనకర్తలకు వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు.. బుధవారం ఆఫీస్‌కు సెలవు దినం కావున రేపు సంచిక వెలువడదు




## రాహుల్ యాత్రలో సీఎం రేవంత్
### మంత్రులతో కలిసి మద్దతు

మహా : ఓటు చోరీకి వ్యతిరేకంగా లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేపట్టిన ఓటర్ అధికార్ యాత్రకు తెలంగాణ కాంగ్రెస్ నేతలు మద్దతు తెలిపారు. మంగళవారం బీహార్‌కు వెళ్లి ఓటర్ అధికార్ యాత్రలో పాల్గొన్నారు. ఈ యాత్రలో సీఎం రేవంత్‌తో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, వాకిటి శ్రీహరి, టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టాప్ న్యూస్

### ఎంపీ కొండా వినూత్న నిరసన
- నాతో పార్టీ ఫుట్ బాల్ ఆడుతోంది



02

### హైడ్రాకు షాక్ ఇచ్చిన హైకోర్టు!
- జూబ్లీ ఎన్ క్లేవ్‌లో కూల్చివేతలపై కీలక తీర్పు
- హైడ్రా ఏర్పాటు చేసిన బోర్డులను తొలగించి.. తీసుకు వెళ్లాలని ఆదేశాలు
- జూబ్లీఎన్ క్లేవ్ వెల్ఫేర్ ఆరోపణలను నిరాధారమని తేల్చిన ఉన్నత న్యాయస్థానం



03

### బండి సంజయ్.. రాజకీయ సన్యాసానికి రెడీగా ఉండు
- మీరు కార్పొరేటర్ కాదు.. కేంద్ర మంత్రి అనే సంగతి మర్చిపోకండి
- పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఫైర్



03

# అసెంబ్లీ ఫైట్
## 30న కేబినెట్.. అదే రోజు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు
### 5 రోజుల పాటు జరిగే అవకాశం
కాళేశ్వరం కమిషన్ నివేదికపై ప్రధాన చర్చ
యూరియా కొరత, భారీ వర్షా ల వల్ల జరిగిన నష్టం
ఉప సభాపతి ఎన్నిక తదితర అంశాలు కూడా

హైదరాబాద్, మహా : తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 30 నుంచి జరగనున్నాయి. అదే రోజు మంత్రివర్గ భేటీ నిర్వహించనున్నారు. ఆ తరువాత రోజు నుంచి శాసన సభ సమావేశాలు నిర్వహించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇటీవల మృతి చెందిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు మొదటి రోజు సభలో సంతాపం ప్రకటించనున్నారు. ఈ సమావేశాల్లోనే ఉప సభాపతి ఎంపిక, కాళేశ్వరం కమిషన్ నివేదికపై చర్చ జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై వేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను త్వరలో తెలంగాణ శాసన సభలో ప్రవేశపెడతామని ఆగస్టు 4న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

02




### పంచాయతీ ఎన్నికలకు సై
- ఓటరు జాబితా సవరణకు షెడ్యూల్ రిలీజ్
- ఈనెల 28న పంచాయతీలు, వార్డుల వారీగా ఓటర్ల జాబితా విడుదల
- ఈనెల 29, జిల్లా స్థాయి.. 30న మండల స్థాయి రాజకీయ పార్టీలతో ఎలక్షన్ కమిషన్ సమావేశం
- సెప్టెంబర్ 2న ఓటర్ల తుది జాబితా విడుదల చేయనున్న ఎస్ఈసీ

03

# ఖైరతాబాద్ ఖరారు?
## సుప్రీం అనర్హత కేసులో దానంతో ముందస్తు రాజీనామా చేయించే యోచన
అలా జరిగితే.. తొమ్మిది మంది సేఫ్ అని అంచనా
ఖైరతాబాద్ ఉప ఎన్నికకు ముందే ఫిక్సయిన కాంగ్రెస్
జూబ్లిహిల్స్ తో పాటు ఖైరతాబాద్ కు బైపోల్ వచ్చే అవకాశం
నేడు ఖైరతాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

హైదరాబాద్, మహా
ఎమ్మెల్యేల అనర్హత కేసులో సుప్రీం తీర్పు అనంతర పరిణామాలు వేగంగా మారుతున్నాయి. పదిమందిలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పార్టీ మార్పు వ్యవహారం స్పష్టంగా ఉండడంతో, అనర్హత వేటు ఖాయమని.. ఆయన పార్టీ మారలేదని చెప్పడానికి వీల్లేని పరిస్థితి ఉందని కాంగ్రెస్ పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఈ క్రమంలో దానం నాగేందర్ ను రాజీనామాకు సిద్ధంగా ఉండమని కాంగ్రెస్ ముఖ్యనేతలు సంకేతాలిచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఎమ్మెల్యేల కేసు కోసం కాకుండా.. కేంద్రాన్నో, బీఆర్ఎస్ ను కార్నర్ చేసి రాజీనామా చేయించాలన్న చర్చ జరుగుతోంది.

మిగతా 2లో



### జమ్మూకశ్మీర్‌లో జల ప్రళయం
- నలుగురి మృతి
- వైష్ణోదేవి యాత్ర నిలిపివేత
- యాత్ర మార్గంలో విరిగిపడ్డ కొండచరియలు
- ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తున్న తావి, రావి నదులు

03




బంగారం ధరలు

| | |
|---|---|
| 24 క్యారెట్ | 1,01,620 |
| 22 క్యారెట్ | 93,150 |
| సిల్వర్ (కేజీ) | 1,20,000 |



### దమ్ముంటే అసెంబ్లీ రద్దు చేయండి!
- మేము కూడా రాజీనామా చేస్తాం.. ఎన్నికలకు వెళ్దాం
- పీసీసీ చీఫ్ కు బీజేపీ ఎంపీ రఘునందన్ రావు సవాల్
- ఓట్ల చోరీ జరిగితే అసదుద్దీన్ ఒవైసీ ఎలా గెలుస్తారు?

హైదరాబాద్, మహా: టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ బాధ్యత మరిచి మాట్లాడుతున్నారని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు మండిపడ్డారు. పీసీసీ అధ్యక్షుడిగా ఏది పడితే అది మాట్లాడితే ఊరుకునేది లేదని, ఓటు చోరీకి పాల్పడి ఉంటే దేశంలోని


మిగతా 2లో

### దొంగ ఓట్లను తొలగించి అసెంబ్లీ ఎన్నికలకు వెళదామా?
**ఒకవేళ కాంగ్రెస్ గెలిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా..**
- వార్డు సభ్యుడిగా కూడా గెలవలేని మహేష్ గౌడ్ కు దొంగ ఓట్ల గురించి ఏం తెలుసు?
- మహేశ్ గౌడ్ ను చూస్తే గజినీ సినిమా గుర్తుకొస్తుంది
- నేను హిందూ ఓటు బ్యాంకుతోనే కరీంనగర్ లో భారీ మెజారిటీతో గెలిచా..
- కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్, మహా : దొంగ ఓట్లతో బీజేపీ నేతలు గెలిచారంటూ పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ చేసిన ఆరోపణలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. "అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీయే కాబట్టి వెంటనే దొంగ ఓట్ల జాబితాను బయటపెట్టండి. ఆ దొంగ ఓట్లను తొలగించాలని

మిగతా 2లో



# అసెంబ్లీ ఫైట్

**హైదరాబాద్, మహా :** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 30 నుంచి జరగనున్నాయి. అదే రోజు మంత్రివర్గ భేటీ నిర్వహించనున్నారు. ఆ తరువాత రోజు నుంచి శాసన సభ సమావేశాలు నిర్వహించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇటీవల మృతి చెందిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు మొదటి రోజు సభలో సంతాపం ప్రకటించనున్నారు. ఈ సమావేశాల్లోనే ఉప సభాపతి ఎంపిక, కాళేశ్వరం కమిషన్ నివేదికపై చర్చ జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై వేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను త్వరలో తెలంగాణ శాసన సభలో ప్రవేశపెడతామని ఆగస్టు 4న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికపై అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకుంటామని, అసెంబ్లీలో చర్చించిన తరువాతే రిపోర్టుపై తుది నిర్ణయం ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. శాసన సభలో చర్చ తర్వాత ఎలాంటి చర్యలు తీసుకోవాలని నిర్ణయిస్తామన్న సీఎం జస్టిస్ ఘోష్ కమిషన్ సూచనల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ముందుకెళ్తుందని స్పష్టం చేశారు. అసెంబ్లీలో చర్చల సారాంశం ప్రకారం భవిష్యత్ కార్యాచరణ ఉంటుందన్న ఆయన జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికలోని సలహాలు, సూచనలను ప్రభుత్వం కచ్చితంగా పాటిస్తుందని కుండబద్దలుకొట్టారు. ఇటీవల హైకోర్టుకు కూడా అసెంబ్లీలో జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికపై చర్చించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది.



**కాళేశ్వరం మంటలు**

అసెంబ్లీలో కాళేశ్వరం ప్రాజెక్టుపై చర్చ మంటలు పుట్టించనుంది. కాళేశ్వరం ను బిఆర్ఎస్ పార్టీ ఏటీఎంగా ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు ప్రచారం చేశారు. ఇపుడు కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఎలా వ్యవహరిస్తారన్న చర్చ ఉంది. సభ మాత్రం సెగలు పుట్టిస్తుందని భావిస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు వస్తారా? హరీష్ నాయకత్వంలోనే పోరాడుతారా? అన్నది చూడాలి. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదికను శాసన సభలో పెట్టి చర్చించిన తరువాత చర్యలు మొదలుపెడతారా? లేదంటే చర్యలు ప్రారంభించి దానికి సంబంధించి అసెంబ్లీలో చర్చిస్తారా? అని ఆగస్టు 22న హైకోర్టు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావులు దాఖలు చేసిన పిటిషన్‌లపై విచారణలో ఇదే కీలకమని, దీనిపై ఈ స్పష్టత లేకుండా తామేమీ చెప్పజాలమని స్పష్టం చేసింది.

**యూరియా కొరతపై చర్చ**

రాష్ట్రంలో రైతులు యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై అధికార, ప్రతిపక్ష నాయకుల మధ్య మాటల యుద్ధం సాగుతోంది. యూరియా కోసం రైతులు పడే కష్టాల గురించి అసెంబ్లీలో చర్చించే అవకాశం ఉంది. ఇటీవల కురిసిన జోరు వర్షాలకు సాగుపనులు ముమ్మరంగా సాగుతున్నాయి. అంతకుముందే నాటేసుకున్న రైతులు ఎరువు కోసం దుకాణాల వద్ద ఎదురుచూస్తున్నారు. అరకొరగా వస్తున్న యూరియా పూర్తిస్థాయిలో అందడం లేదని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలో కురిసిన, కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతులు సైతం నష్టాల పాలయ్యారు. వర్షాకాలంలో ప్రభుత్వం చేపట్టాల్సిన సహాయక చర్యలపై చర్చించే అవకాశం ఉంది. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ జూన్ 8న మృతి చెందారు. గుండెపోటుతో గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన, ఆ రోజు ఉదయం 5.45 గంటలకు తుది శ్వాస విడిచారు. సిట్టింగ్ ఎమ్మెల్యే కాబట్టి ఆయన సంతాప తీర్మానం కూడా ప్రవేశ పెట్టనున్నారు.

## దొంగ ఓట్లను తొలగించి అసెంబ్లీ ఎన్నికలకు వెళదామా?



(మొదటిపేజీ తరువాయి)

ఎలక్షన్ కమిషన్ కు లేఖ రాయండి. ఆ తరువాత అసెంబ్లీని రద్దు చేసి ఎన్నికల్లో వెళ్లండి. ఒకవేళ కాంగ్రెస్ గెలిస్తే నేను రాజకీయ సన్యాసం తీసుకుంటా. దీనికి కాంగ్రెస్ పార్టీ సిద్ధమా?''అంటూ సవాల్ విసిరారు. పార్లమెంట్ ఎన్నికల్లో 2 లక్షల 25 వేల భారీ మెజారిటీతో గెలిపిస్తే దొంగ ఓట్లంటూ కరీంనగర్ ప్రజలను కాంగ్రెస్ అవమానిస్తోందని మండిపడ్డారు. ఈ దేశంలో 20 నెలల పాలనలో పంచాయతీలకు నయాపైసా ఇయ్యని పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ మాత్రమేనని విమర్శించారు. పంచాయతీలకు అప్పుడైనా, ఇప్పుడైనా నిధులిస్తోంది కేంద్ర ప్రభుత్వమేనన్నారు. ఆ కేంద్ర నిధుల కోసమే లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించుకుంటున్నారే తప్ప ఎన్నికలు జరపాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ కు లేదన్నారు. కరీంనగర్ లో తనను కలిసిన మీడియా ప్రతినిధులు కలిసి మహేశ్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించగా స్పందిస్తూ మహేశ్ గౌడ్ పైనా, కాంగ్రెస్ నేతలపైనా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

మహేశ్ గౌడ్ పై నాకు వ్యక్తిగత కక్ష లేదు, ఆయన ఏం మాట్లాడారో ఆయనకే తెలియనట్లుందన్నారు. ఒక్కసారైనా వార్డు మెంబర్ గానో, ప్రజాప్రతినిధిగానో గెలిచి ఉంటే ఓట్ల చోరీ సంగతి తెలిసేది. ఆయన ఒక్కసారి కూడా వార్డు మెంబర్ గా కూడా గెలవని వ్యక్తి అని వ్యాఖ్యానించారు. ఓట్ల చోరీ సంగతి ఆయనకేం తెలుసు? కరీంనగర్ లో ఒక ఓటు వేసి జగిత్యాలలో మరో ఓటు చొప్పదండిలో ఇంకో ఓటు వేయడం సాధ్యమైతదా? ఆయన ఎట్లా మాట్లాడతారు? నన్ను కరీంనగర్ ప్రజలు 2 లక్షల 25 వేల ఓట్ల భారీ మెజారిటీతో గెలిపించారు. ఆయనేమో దొంగ ఓట్లతో గెలిచారని చెప్పి కరీంనగర్ ప్రజలను అవమానిస్తున్నారన్నారు. నేను సవాల్ చేస్తున్నా అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీ, దొంగ ఓట్ల జాబితాను బయటపెట్టి వాటిని తొలగించాలని ఎలక్షన్ కమిషన్ కు లేఖ రాయండన్నారు. ఆ తరువాత అసెంబ్లీని రద్దు చేసి ఎన్నికలకు వెళ్దాం, ఒకవేళ కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే నేను రాజకీయ సన్యాసం తీసుకుంటానని సవాల్ చేశారు. కాంగ్రెస్ నేతలు ఊళ్లలోకి పోతే రాళ్లతో కొట్టేంత కోపంతో జనం ఉన్నారని వ్యాఖ్యానించారు.

20 నెలల పాలనలో పంచాయతీలకు ఒక్కపైసా కూడా ఇయ్యని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. రేపు పంచాయతీ ఎన్నికలు సైతం కేంద్ర నిధుల కోసమే నిర్వహిస్తున్నారే తప్ప ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచనే కాంగ్రెస్ కు లేదన్నారు. మహేశ్ గౌడ్ ను చూస్తే గజిని సినిమా గుర్తుకొస్తుంది, హీరోకు 15 నిమిషాలకు మించి ఏదీ గుర్తుండదు, మహేశ్ గౌడ్ కూడా గజనీ లెక్క తయారైండన్నారు. ఆయనే నన్ను బీసీ అన్నడు, బండి సంజయ్ బీసీ కాబట్టే బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి తొలగించారని మాట్లాడిండు, ఇప్పుడు మళ్లీ ఆయనే నన్ను దేశ్ ముఖ్ అని అంటున్నడు, ఆయన ఏం మాట్లాడుతున్నడో ఆయనకే అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు. బీసీ అంటూ బీసీ నాయకుడినే విమర్శిస్తరు, బీసీ రిజర్వేషన్లని చెప్పి ముస్లింలకు రిజర్వేషన్లు ఇస్తరు, బీసీని ఉప రాష్ట్రపతి చేస్తే ఆయనను ఓడగొట్టాలని చూస్తరు, ఓడిపోతారని తెలిసి రెడ్డి అభ్యర్థిని ఉపరాష్ట్రపతి బరిలో దింపుతున్నారంటూ చివరకు ఆ సామాజికవర్గం వాళ్లు కూడా కాంగ్రెస్ ను తిడుతున్నారన్నారు. కరీంనగర్ లో చాలా మంది మైనారిటీ ఇండ్లలో వందల కొద్ది దొంగ ఓట్లున్నాయని, వాటిని తొలగించాలని మాజీ మేయర్ సునీల్ రావు ఫిర్యాదు చేశారన్నారు. దొంగ ఓట్లతో గెలవాలనుకుంటే 8 ఎంపీ సీట్లు మాత్రమే బీజేపీ ఎందుకు గెలుస్తుంది, మొత్తం ఎంపీ స్థానాలను గెలుచుకునే వాళ్లం కదా అని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి 8 ఎమ్మెల్యే సీట్లు మాత్రమే ఎందుకు వస్తాయి? నేను దొంగ ఓట్లతో గెలిచి ఉంటే ఎన్నికలైపోయిన వెంటనే ఎలక్షన్ కమిషన్ కు ఎందుకు ఫిర్యాదు చేయలేదు? ఇంగిత జ్ఞానం లేకుండా మాట్లాడితే ఎట్లా? నాకు తెలిసినంత వరకు ఆయనకు (మహేశ్ గౌడ్) భద్రత ఇవ్వడం లేదట, బండి సంజయ్ ను తిడితే బీజేపీ నాయకులు ధర్నాలు చేసి అడ్డుకుంటారు, ఆందోళనలు చేస్తారు కాబట్టి అప్పుడైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తనకు భద్రతను పెంచుతుందనే ఉద్దేశంతోనే ఆయన మాట్లాడినట్లు కన్పిస్తోందని వ్యాఖ్యానించారు.

మతం పేరు చెప్పి ఓట్లడిగే బిచ్చగాళ్లు బీజేపీ నాయకులని ఆయన అంటుంటే నవ్వొస్తుందని, ఎన్నికలున్నా లేకున్నా హిందూ సమాజం, హిందూ ధర్మ పరిరక్షణ కోసం బరాబర్ బీజేపీ కొట్లాడతదని స్పష్టం చేశారు. భైంసాలో పేద హిందువుల ఇండ్లను తగలబెట్టినప్పుడు ఈ కాంగ్రెసోళ్లు ఎటు పోయారు? గోహత్యలు జరుగుతుంటే ఎటు పోయారు? అనేక మంది హిందువులపై పీడీ యాక్టులు పెట్టి వేధిస్తుంటే ఎందుకు మాట్లాడటం లేదు? మక్కా యాత్రకు పోయే ముస్లింలకు డబ్బులిచ్చి అన్ని సౌకర్యాలిచ్చి పంపుతున్న రాష్ట్ర ప్రభుత్వం అయ్యప్ప భక్తులను ఎందుకు పట్టించుకోరని నిలదీశారు. చివరకు గణేశ్ ఉత్సవాలు జరుపుకోవాలంటే రోడ్డుకు అడ్డం ఉందని, సౌండ్ పెట్టొద్దని, ర్యాలీలు చేయొద్దంటూ రకరకాల షరతులు పెడుతూ ఇబ్బంది పెడుతున్నారన్నారు. మేం బరాబర్ గణేశ్ ఉత్సవాల్లో సౌండ్ పెడతం, చట్టానికి లోబడి ఉత్సవాలు జరుపుకుంటామన్నారు. ఓట్ల కోసం బిచ్చమెత్తుకునే బతుకు కాంగ్రెస్ దే. ఎన్నికలొస్తున్నయంటే టోపీలు పెట్టుకుని మసీదులకు పోయి ప్రార్థన చేస్తున్నట్లు నటించడమే కాదు జీవించే పార్టీ కాంగ్రెస్‌అని అన్నారు. ఇఫ్తార్ విందులిస్తూ నటించేది కాంగ్రెస్ నేతలు, సనాతన ధర్మం, హిందు ధర్మ పరిరక్షణ కోసం మాట్లాడితే బిచ్చమెత్తుకున్నట్లా? అట్లయితే నేను చెబుతున్నా..నేను కరీంనగర్ ఎంపీగా గెలిచానంటే అది హిందూ ఓట్లతోనేనని అన్నారు. ఆ విషయాన్ని బరాబర్ చెబుతా, గల్లా ఎగరేసుకుని గర్వంగా చెబుతా తెలంగాణలోనూ హిందూ ఓటు బ్యాంకును తయారు చేస్తామన్నారు. కేంద్ర హోం మంత్రిత్వ బాధ్యతలు చూస్తున్న బండి సంజయ్ రోహింగ్యాలపై ఎందుకు చర్యలు తీసుకోలేదని కొందరు అవగాహన లేని ఫాల్తుగాళ్లు మాట్లాడుతున్నరంటూ రోహింగ్యాలు 2014కు ముందు ఇతర దేశాల నుండి అక్రమంగా వలస వచ్చారు, అప్పుడు అధికారంలోకి ఉన్నది కాంగ్రెస్సేనని గుర్తు చేశారు. మోదీ ప్రభుత్వం వచ్చాక అక్రమ వలసను నిరోధించేందుకు సరిహద్దు ప్రాంతాల్లో ఫెన్సింగ్ నిర్మిస్తోందని, లా అండ్ ఆర్డర్ రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ఉంటోందన్నారు. రోహింగ్యాలను పంపాలని చెబుతుంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు సహకరించలేదన్నారు పైగా ఓటు బ్యాంకు కోసం ఓటర్ కార్డులిచ్చి, రేషన్ కార్డులిచ్చి, ఇండ్లు ఇచ్చి వాళ్లను పెంచి పోషిస్తున్నారని మండిపడ్డారు. పాకిస్తాన్ నుండి వచ్చి రోహింగ్యాలు ఇండియాకు, పాకిస్తాన్ కు యుద్ధం జరిగితే ఎవరికి మద్దతిస్తారు? పాకిస్తాన్ కు మద్దతిచ్చే వాళ్లను ఓటు బ్యాంకు కోసం పెంచి పోషిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏమనాలి? కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చాక అక్రమ వలసలు లేకుండా నిరోధిస్తున్నామన్నారు. పాస్ పోర్టు, వీసా గడువు ముగిసిన తరువాత విదేశీయులందరినీ వాళ్ల దేశాలకు పంపిస్తున్నామని పేర్కొన్నారు. ఇది తెలియని మూర్ఖులు బండి సంజయ్ కేంద్ర మంత్రిగా ఉన్నారు కదా... ఆయనెందుకు రోహింగ్యాలపై చర్యలు తీసుకోలేదంటూ మూర్ఖంగా మాట్లాడుతున్నరని విరుచుకుపడ్డారు. తన గురించి మాట్లాడే వారు ముందు ఈ విషయాలను తెలుసుకుంటే మంచిదని హితవు పలికారు.

## దమ్ముంటే అసెంబ్లీ రద్దు చేయండి!

- మేము కూడా రాజీనామా చేస్తాం.. ఎన్నికలకు వెళ్దాం
- పీసీసీ చీఫ్ కు బీజేపీ ఎంపీ రఘునందన్ రావు సవాల్
- ఓట్ల చోరీ జరిగితే అసదుద్దీన్ ఒవైసీ ఎలా గెలుస్తారు?

(మొదటిపేజీ తరువాయి)

అన్ని పార్లమెంట్ స్థానాలను తామే గెలుస్తామని అన్నారు.. తమ పార్టీ ఎంపీలందరం రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలకు వెళతామని, దానికి కాంగ్రెస్ సిద్ధమా? అని సవాల్ విసిరారు. రాజీనామా చేసే ధైర్యం ఉందా? అని ప్రశ్నించారు.మేం ఓట్ల చోరీకి పాల్పడినట్టయితే, తెలంగాణలో కాంగ్రెస్ ఎనిమిది చోట్ల ఎలా గెలిచింది, అసదుద్దీన్ ఒవైసీ ఎలా విజయం సాధించారని నిలదీశారు. దమ్ముంటే మీ ఎనిమిది మంది ఎంపీలతో రాజీనామా చేయించాలని, తాము కూడా రాజీనామా చేస్తామని అన్నారు. ఇతరరాష్ట్రాల్లోలేనియూరియాకొరతఇక్కడేఎందుకు.. కొత్త ఓటరు లిస్టుతో మళ్లీ ఎన్నికలకు వెళదామని వ్యాఖ్యానించారు. అప్పుడు వాస్తవాలు ఏమిటో ప్రజలకు తెలుస్తాయని అన్నారు. బీజేపీని అడిగి కామారెడ్డి డిక్లరేషన్ హామీ ఇచ్చారా అని ప్రశ్నించారు. కుంటిసాకులు చెప్పకుండా బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరంపై నిజాయతీగా కమిషన్ నివేదికను రాష్ట్ర ప్రజల ముందు ఉంచాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహణ లోపం కారణంగానే యూరియా కొరత తలెత్తిందని అన్నారు. ఇతర రాష్ట్రాల్లో లేని యూరియా కొరత ఇక్కడే ఎందుకు ఉందని ప్రశ్నించారు.

## ఖైరతాబాద్ ఖరారు?

(మొదటిపేజీ తరువాయి)


ప్రస్తుతం నలుగురు ఎమ్మెల్యేలు రాజీనామాకు సై అంటున్నా.. కాంగ్రెస్ హైకమాండ్ మాత్రం ఒక్కరికే అనుమతించాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ తరుపున సికింద్రాబాద్ ఎంపీగా పోటీ చేసి ఉండడంతో ఆయన ఉప ఎన్నికకు ఏడాది ముందే కాంగ్రెస్ పార్టీ సన్నద్ధమైంది. ఈ క్రమంలోనే రాజీనామాకు సిద్దంగా ఉండాలని పార్టీ హైకమాండ్ నుండి సంకేతాలు అందినట్లు చెబుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఖైరతాబాద్ నియోజకవర్గంలో పర్యటించనుండగా, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, రాష్ట్ర శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి శ్రీధర్ బాబు ఖైరతాబాద్ నిర్ణయంలో కీలకం కానున్నారు. ఇటీవల సభాపతితో మంత్రి శ్రీధర్ బాబు సుదీర్ఘంగా చర్చించగా, మంగళవారం ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి, కీలక మంత్రులు సుప్రీంకోర్టు మాజీ జస్టిస్ సుదర్శన్ రెడ్డిని కలవగా, ఎమ్మెల్యేల అంశంపై కూడా న్యాయ సలహా తీసుకున్నట్లు సమాచారం. జూబ్లిహిల్స్ తో కలిసి ఖైరతాబాద్ కు బైపోల్ వచ్చేలా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. బైపోల్ షెడ్యూల్ ప్రకటించే సమయానికి ముందే రాజీనామా చేసి, జూబ్లిహిల్స్ తో కలిసి రెడీగా ఉండాలన్న ఎత్తుగడతో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఖైరతాబాద్ స్థానంలో దానం నాగేందర్ మరోసారి బరిలో నిలవనున్నారు. మరో వైపు బిఆర్ఎస్ పార్టీ ఉప ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకోగా, ఖైరతాబాద్ బిఆర్ఎస్ అభ్యర్ధిగా మన్నె గోవర్ధన్ రెడ్డిని నిలిపే అవకాశముంది. మన్నె గోవర్ధన్ రెడ్డి దానం కంటే ముందు టీఆర్ఎస్ అభ్యర్ధిగా పోటీచేయగా, దానం వెళ్ళిపోయిన తర్వాత పార్టీ బాధ్యతలు ఆయనకే అప్పగించారు. ఎంజీఆర్ సతీమణి అదే నియోజకవర్గంలోని వెంకటేశ్వరకాలనీ కార్పోరేటర్ గా రెండుసార్లు విజయం సాధించారు. బిజెపి నుండి చింతల రామచంద్రారెడ్డి బరిలో నిలవనున్నారు. జూబ్లిహిల్స్ తో కలిసి ఎన్నికలకు వెళ్తారా? జూబ్లిహిల్స్ తర్వాత ఎన్నికలకు వెళ్తారా? అన్నదానిపై మరో పదిరోజుల్లో స్పష్టత వచ్చే అవకాశముంది.



## ఎంపీ కొండా వినూత్న నిరసన

### నాతో పార్టీ ఫుట్ బాల్ ఆడుతోంది

**హైదరాబాద్, మహా :** బీజేపీ కీలక నేత, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మంగళవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో వినూత్న తరహాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు కూడా చేశారు. బీజేపీ రాష్ట్ర సంస్థాగత కార్యదర్శి చంద్రశేఖర్ తివారీకి ఫుట్ బాల్ గిఫ్ట్‌గా ఇచ్చిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, పార్టీలో కొందరి వ్యవహార శైలిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కావాలని తనను టార్గెట్ చేసి తనతో ఫుట్ బాల్ ఆడుకుంటున్నారని ఆవేదన చెందారు. తాను ఒక ఎంపీనని, తనకు జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర నేతలు, జిల్లా నేతలు ఏ మాత్రం సహకరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు జరుగుతున్న అసౌకర్యాన్ని రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుకు చెబితే సంస్థాగత కార్యదర్శి చంద్రశేఖర్ తివారీని కలువమంటున్నారని, తివారీని కలిస్తే అభయ్ పాటిల్ ను కలువమన్నారని, అభయ్ పాటిల్ ను కలిస్తే మరొకరి పేరును చెబుతూ తిప్పుతున్నారు తప్ప సమస్యను పరిష్కరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, ఇటీవల బీజేపీ కార్యకర్తలపై కూడా విశ్వేశ్వర్ రెడ్డి మండిపడిన విషయం తెలిసిందే. 'మీకు కార్యకర్తలు అవసరం లేదా?' అని ఓ నాయకుడు ప్రశ్నించగా, కార్యకర్తలతో పనిలేదని ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ వీడియో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. తాజాగా పార్టీ నేతలపై హాట్ కామెంట్స్ చేయడం చర్చనీయాంశంగా మారింది.



# జమ్మూకశ్మీర్‌లో జల ప్రళయం

## నలుగురి మృతి

- వైష్ణోదేవి యాత్ర నిలిపివేత
- యాత్ర మార్గంలో విరిగిపడ్డ కొండచరియలు
- ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తున్న తావి, రావి నదులు




**మహా :** జమ్మూకశ్మీర్‌ను భారీ వర్షాలు, వరదలు అతలాకుతలం చేస్తున్నాయి. కుండపోత వానల కారణంగా సంభవించిన వేర్వేరు ఘటనల్లో నలుగురు ప్రాణాలు కోల్పోగా, ప్రఖ్యాత వైష్ణోదేవి యాత్రకు అంతరాయం కలిగింది. దోడా జిల్లాలో ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో తీవ్ర నష్టం వాటిల్లింది. అధికారులు సహాయక చర్యలను ముమ్మరం చేశారు. దోడా జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు ఓ ఇల్లు కూలిపోవడంతో ఇద్దరు మరణించగా, ఆకస్మిక వరదల్లో చిక్కుకుని మరో ఇద్దరు మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. ఈ జిల్లాలో మేఘ విస్ఫోటనం (క్లౌడ్‌బరస్ట్) కూడా సంభవించినట్లు సమాచారం. నదులు, వాగుల వద్దకు వెళ్లవద్దని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా యంత్రాంగం హెచ్చరికలు జారీ చేసింది. భారీ వర్షాలు, కొండచరియల కారణంగా దోడా, కిష్త్వార్ జిల్లాలను కలిపే జాతీయ రహదారి 244 కొంత భాగం కొట్టుకుపోవడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. మరోవైపు, వైష్ణోదేవి పుణ్యక్షేత్రానికి వెళ్లే మార్గంలో కొండచరియలు విరిగిపడ్డాయి. అధ్క్వారీలోని ఇంద్రప్రస్థ భోజనాలయ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో పలువురికి గాయాలైనట్లు సమాచారం. వెంటనే స్పందించిన అధికారులు సహాయక చర్యలు చేపట్టి, యాత్రను తాత్కాలికంగా నిలిపివేశారు.

జమ్మూ లోని అనేక ప్రాంతాల్లో పరిస్థితి చాలా తీవ్రంగా ఉందని సీఎం ఒమర్ అబ్దుల్లా తెలిపారు. "పరిస్థితిని స్వయంగా పర్యవేక్షించేందుకు శ్రీనగర్ నుంచి జమ్మూకు బయలుదేరుతున్నాను. అత్యవసర పునరుద్ధరణ పనుల కోసం జిల్లా కలెక్టర్లకు అదనపు నిధులు విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేశాం" అని ఆయన 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. వరద సంసిద్ధతపై ఆయన ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించి, అన్ని శాఖలను సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ప్రధాన నదులైన తావి, రావి ప్రమాద స్థాయిని మించి ప్రవహిస్తున్నాయి. కథువా జిల్లాలో రావి నది ఉప్పొంగడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రాంబన్ జిల్లాలో కొండరాళ్లు దొర్లిపడుతుండటంతో శ్రీనగర్‌జమ్మూ జాతీయ రహదారిని... జోజిలా పాస్ వద్ద భారీగా మంచు కురుస్తుండటంతో శ్రీనగర్‌లేహ్ జాతీయ రహదారిని మూసివేశారు. ప్రభావిత జిల్లాల్లో అధికారులు హెల్ప్‌లైన్ నంబర్లను ఏర్పాటు చేసి, సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. జమ్మూలో భారీ వర్షాలు కొనసాగవచ్చని వాతావరణ శాఖ హెచ్చరించింది.

# పంచాయతీ ఎన్నికలకు సై

- ఓటరు జాబితా సవరణకు షెడ్యూల్ రిలీజ్
- ఈనెల 28న పంచాయతీలు, వార్డుల వారీగా ఓటర్ల జాబితా విడుదల
- ఈనెల 29, జిల్లా స్థాయి.. 30న మండల స్థాయి రాజకీయ పార్టీలతో ఎలక్షన్ కమిషన్ సమావేశం
- సెప్టెంబర్ 2న ఓటర్ల తుది జాబితా విడుదల చేయనున్న ఎస్ఈసీ




**హైదరాబాద్, మహా:** రాష్ట్రంలో ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఎన్నికల ప్రక్రియ మొదలైంది. ఈసీ తాజాగా గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా గురించి షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నెల 28వ తేదీన పంచాయతీలు, వార్డుల వారీగా ఓటరు జాబితా విడుదల చేయనున్నట్టుగా ప్రకటించింది. ఆగస్టు 29వ తేదీన జిల్లా స్థాయి, ఆగస్టు 30న మండల స్థాయిలో రాజకీయ పార్టీలతో రాష్ట్ర ఎన్నికల సంఘం సమావేశం నిర్వహించనుంది. 30వ తేదీ వరకు అభ్యంతరాలు స్వీకరించనుంది. సెప్టెంబర్ 2వ తేదీన తుది ఓటర్ల జాబితాను విడుదల చేస్తామని ఈసీ తెలిపింది. వెనుకబడిన తరగతులకు (బీసీలు) 42 శాతం రిజర్వేషన్లకు కేంద్రం ఆమోదం తెలిపినా లేదా అనే దానితో సంబంధం లేకుండా హైకోర్టు నిర్దేశించిన గడువు అయిన సెప్టెంబర్ 30 నాటికి స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది.

**సెప్టెంబర్ 30 గడువునాటికి ఎన్నికలు..**

జూన్ 25న తెలంగాణ హైకోర్టు ఇచ్చిన సెప్టెంబర్ 30 గడువునాటికి స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయాల్సి ఉంది.రాష్ట్ర ఎన్నికల సంఘం మండల, జిల్లా స్థాయి అధికారులు.. గ్రామ పంచాయతీల తుది ఓటర్ల జాబితాను తయారు చేసి ప్రచురించడానికి తాజాగా షెడ్యూల్‌ను నిర్ణయించింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుపై తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా కసరత్తు చేస్తోంది. కేంద్రంపై ఒత్తిడి పెంచడానికి ప్రభుత్వం పదే పదే చేసిన విజ్ఞప్తులు, దేశ రాజధానిలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. రాష్ట్ర ప్రభుత్వం కోర్టు నిర్దేశించిన గడువుకు కట్టుబడి ఉండాల్సి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ తరఫునే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం సమాలోచనలు చేస్తున్నట్టుగా తెలుస్తోంది.

# హైడ్రాకు షాక్ ఇచ్చిన హైకోర్టు!

## జూబ్లీ ఎన్ క్లేవ్‌లో కూల్చివేతలపై కీలక తీర్పు

- హైడ్రా ఏర్పాటు చేసిన బోర్డులను తొలగించి.. తీసుకు వెళ్లాలని ఆదేశాలు
- జూబ్లీఎన్ క్లేవ్ వెల్ఫేర్ ఆరోపణలను నిరాధారమని తేల్చిన ఉన్నత న్యాయస్థానం



**హైదరాబాద్, మహా:** హైడ్రా కూల్చివేతలపై హై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మాదాపూర్‌లోని జూబ్లీ ఎన్ క్లేవ్‌లో స్వాధీనం చేసుకున్న స్థలాన్ని వెంటనే ఖాళీ చేయాలని, అక్కడ ఏర్పాటు చేసిన బోర్డులను తొలగించాలని ఆదేశించింది. ఆ స్థలం ప్రైయివేట్‌దని, తదుపరి కోర్టు ఉత్తర్వులు వచ్చే వరకు ఎలాంటి జోక్యం చేసుకోకూడదని హైడ్రా, జీహెచ్ ఎంసీ, పురపాలక శాఖ, జూబ్లీ ఎన్ క్లేవ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్లకు స్పష్టం చేసింది.

**పార్క్ లేదని ప్రభుత్వం స్పష్టం చేసినా...**

మాదాపూర్‌లోని జూబ్లీ ఎన్ క్లేవ్‌లో వై. వెంకటరెడ్డి, వై. జగాల్‌రెడ్డిలు పార్క్ స్థలం కబ్జా చేశారన్న ఆరోపణలపై ఆగస్టు 23వ తేదీన తెల్లవారు జామున కూల్చివేసింది. ఆ వెంటనే ఆస్థలం చుట్టూ హైడ్రా పెన్షింగ్ వేసి బోర్డులు పాతింది. దీనిపై వై. వెంకటరెడ్డి, వై.జగాల్‌రెడ్డిలు హైకోర్టును ఆశ్రయించారు. వాస్తవంగా హైడ్రా కూల్చివేసిన భూమి 2004 సీలింగ్ సర్‌ప్లస్ ల్యాండ్ అయింది. అప్పట్లో కొంత మంది పెద్దలు తమ అధికార బలంతో సీలింగ్ భూమిలో అక్రమంగా లేఅవుట్ వేశారు. దీనిని అప్పటి హుడా 2006లో సీలింగ్ భూమిలో లేఅవుట్ ఇవ్వడం కుదరదని చెప్పి తిరస్కరించింది. ప్రభుత్వం 2008లో జైహింద్ రెడ్డి కుటుంబ సభ్యులకు రెగ్యులరైజ్ చేస్తూ జీవో ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం 2012లో పార్క్‌ను రద్దు చేసింది. క్రమబద్ధీకరణ జీవోను రద్దు చేయాలని కొంత మంది హైకోర్టుకు వెళ్లగా 2015లో క్రమబద్ధీకరణ జీవో సరైనదేనని తుది తీర్పు ఇచ్చింది. ఇదే సమయంలో 2013లో జూబ్లీ ఎన్ క్లేవ్ లేఅవుట్ రద్దు చేస్తూ మరో ఆదేశం కూడా కోర్టు ఇస్తూ సర్ ప్లస్ ల్యాండ్‌లో లేఅవుట్ ఎలా వేస్తారని కూడా ప్రశ్నించింది. హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం జీవోలు ఎగ్జిస్టెన్స్‌లోకి వచ్చాయి. దీనిపైన విజిలెన్స్ కమిటీ కూడా విచారణ చేసి ఈ భూమి వై. వెంకటరెడ్డి, వై.జగాల్‌రెడ్డిలకే చెందుతుందని 2017లో విజిలెన్స్ రిపోర్టు రాశారు. తాజాగా హైడ్రా వచ్చి ఇది పార్క్ స్థలం అంటూ కూల్చివేతలు చేపట్టింది. వెంటనే అక్కడ ఏర్పాటు చేసిన బోర్డులు తొలగించాలని ఆదేశించింది.

# బండి సంజయ్.. రాజకీయ సన్యాసానికి రెడీగా ఉండు

## మీరు కార్పొరేటర్ కాదు.. కేంద్ర మంత్రి అనే సంగతి మర్చిపోకండి

### పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఫైర్

**హైదరాబాద్, మహా:** 12 ఏళ్ల బీజేపీ పాలన.. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనపై కరీంనగర్ నడిబొడ్డున చర్చకు సిద్ధమా.? అంటూ బండి సంజయ్‌కు టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సవాల్ విసిరారు. మీరు కార్పొరేటర్ కాదు.. కేంద్ర మంత్రి సంగతి మర్చిపోకండి అంటూ కౌంటరిచ్చారు. ఎలాంటి సెక్యూరిటీ లేకుండా తిరగడానికి నేను సిద్ధం..? మీరు సిద్ధమా..? అని సవాల్ విసిరారు. మంగళవారం కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై మహేష్ కుమార్ గౌడ్ స్పందిస్తూ.. కరీంనగర్ ఎమ్మెల్యేగా పోటీ చేసి ఎన్నిసార్లు ఓడిపోయావో గుర్తు లేదా..? స్థానిక ఎన్నికల్లో బీజేపీకి ఘోర పరాజయం తప్పదు.. రాజకీయ సన్యాసం తీసుకోవడానికి బండి సంజయ్ సిద్దంగా ఉండాలన్నారు. రాముడు, దేవుడు పేరు చెప్పకుండా.. అయోధ్య అక్షింతలు అని ప్రచారం చేయకుండా గెలవగలవా అని సవాల్ విసిరారు. దేవుడు పేరు చెప్పుకుని రాజకీయాలు చేసే మీరు కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయానికి కానీ, వేములవాడ రాజరాజేశ్వర దేవాలయ అభివృద్ధికి గానీ ఒక్క పైసా అయినా ఇచ్చారా అని నిలదీశారు.

**కరీంనగర్‌కు ఎన్ని ప్రాజెక్టులు తెచ్చారు..?**

'కేంద్రం నుంచి రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టుల కేటాయింపులో అన్యాయం జరుగుతుందని ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేక దాటవేస్తూ పక్కదారి పట్టిస్తున్నారు. కేంద్ర మంత్రిగా తెలంగాణకు, కరీంనగర్‌కు



ఏమీ చెశారో లెక్కలు చెప్పగలవా..? కరీంనగర్‌కు ఎన్ని ప్రాజెక్టులు తెచ్చారు..? ఎంత మంది యువతకు ఉద్యోగాలు ఇప్పించారు..? బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై కేంద్రం అన్యాయం చేస్తున్నా.. బీసీ బిడ్డగా ఎందుకు ప్రశ్నిచండం లేదు..? మతం పేరుతో గెలుస్తూ భావోద్వేగాలను రెచ్చగొడుతుంది మీరు కాదా..? ముస్లిం పేరుతో బీసీ రిజర్వేషన్లు అడ్డుకుంటున్న మీరు, మీ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ముస్లింలు బీసీల్లో ఉండడంపై ఏమి సమాధానం చెబుతారు..? అక్కడ ముస్లింలకు రిజర్వేషన్లు ఇస్తే లేనిది.. ఇక్కడిస్తే తప్పేంటి..? ముస్లింలలో పేదలు లేరా..? వారికి న్యాయం జరగకూడదా..? అని' మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నలు సంధించారు.




# హైదరాబాద్ మహీంద్రా యూనివర్సిటీలో డ్రగ్స్ కలకలం

## ఐదుగురు విద్యార్థులకు పాజిటివ్!

### రెస్టారెంట్ యజమాని సమాచారంతో పోలీసుల దాడులు
### కిలోన్నర గంజాయి, ఓజీ వీడ్ స్వాధీనం
### ఢిల్లీ నుంచి కొరియర్‌లో మాదకద్రవ్యాల సరఫరా

**హైదరాబాద్, మహా :** హైదరాబాద్‌లోని ప్రముఖ మహీంద్రా యూనివర్సిటీలో మాదకద్రవ్యాల వాడకం వెలుగులోకి రావడం తీవ్ర కలకలం సృష్టిస్తోంది. ఐదుగురు విద్యార్థులకు డ్రగ్స్ పరీక్షల్లో పాజిటివ్‌గా నిర్ధారణ కావడం ఆందోళన కలిగిస్తోంది. ఓ రెస్టారెంట్ యజమాని ఇచ్చిన కచ్చితమైన సమాచారంతో రంగంలోకి దిగిన పోలీసులు వర్సిటీలో సోదాలు జరిపి భారీగా డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. 50 మంది విద్యార్థులు డ్రగ్స్ తీసుకుంటున్నట్లు అనుమానిస్తున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మల్నాడు రెస్టారెంట్ యజమాని ఇచ్చిన సమాచారం ఆధారంగా పోలీసులు మహీంద్రా యూనివర్సిటీలో తనిఖీలు చేపట్టారు. ఈ సోదాల్లో కిలోన్నర గంజాయితో పాటు 47 గ్రాముల ఓజీ వీడ్‌ను స్వాధీనం చేసుకున్నారు. శ్రీమారుతి కొరియర్ సర్వీస్ ద్వారా ఢిల్లీ నుంచి ఈ డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. గతంలో విద్యార్థులు నిక్ అనే నైజీరియన్ నుంచి ఎండీఎంఏ కొనుగోలు చేసి నగరంలోని పలు పబ్‌లలో పార్టీలు చేసుకున్నట్లు కూడా గుర్తించారు. డ్రగ్స్ బారిన పడిన విద్యార్థులకు పోలీసులు ప్రస్తుతం కౌన్సెలింగ్ ఇస్తున్నారు.

మీరు జర్నలిస్ట్ అవ్వాలనుకుంటున్నారా?
జర్నలిజంలో రాణించి సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలను అరికట్టాలనుకుంటున్నారా? అయితే మీకిదే సువర్ణావకాశం
ANN SCHOOL OF JOURNALISMలో
జాయిన్ అయ్యి నిజమైన జర్నలిస్టులుగా గుర్తింపు తెచ్చుకోండి.
గృహిణులు, నిరుద్యోగులు, విద్యార్థులకు
ఇదే మా ఆహ్వానం
అడ్మిషన్లు ప్రారంభమైనవి
అప్లికేషన్‌కు ఆఖరుతేదీ - సెప్టెంబర్ 4
తరగతులు ప్రారంభం : సెప్టెంబర్ 2వ వారం
పరిమితమైన సీట్లు, సీనియర్ పాత్రికేయులతో విద్యాబోధన
మీరున్న చోటు నుండే ఆన్‌లైన్‌లో జర్నలిజం క్లాసులు
8 వారాలు, 16 ఆన్‌లైన్ క్లాసులు
కోర్సు పూరైన విద్యార్థులకు జర్నలిజం సర్టిఫికెట్ ఇవ్వబడును
మెరిట్ స్టూడెంట్స్‌కు ఇంటర్న్‌షిప్ అవకాశం.. రికమండేషన్ లెటర్
త్వరపడండి...
FOR ADMISSIONS CONTACT: +91 74369 39999
SCAN ME
APPLY ON OUR OFFICIAL WEBSITE: WWW.ANNSCHOOLOFJOURNALISM.COM
అడ్మిషన్లు ప్రారంభమైనవి | ఆఖరుతేదీ - సెప్టెంబర్ 4 | తరగతులు ప్రారంభం : సెప్టెంబర్ 2వ వారం

ఉద్యోగావకాశం
పత్రికా రంగంలో నూతన ఒరవడి సృష్టిస్తున్న
మహా పత్రికకు (RNI NO: APTEL/2003/09316)
ఏపీ, తెలంగాణలోని అన్ని ప్రాంతాలకు జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
WWW.EPAPER.MAHAADAILY.COM
ఆసక్తి గల వారు సంప్రదించండి
MAHAAPATRIKA@GMAIL.COM,
95501 59679, 90001 41919



రచనలకు ఆహ్వానం
ప్రతిరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.
మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp:
74369 39999

వినాయకచవితి స్పెషల్

# పూజా విధానం.. వ్రతకథ



- శృంగేరి శారద
విశ్రాంత అధికారి, విద్యావేత్త
9490261119


ఓం గం గణపతయే నమః అంటూ హిందువుల కుటుంబం గృహంలోనూ, ఉద్యోగం, వ్యాపారం ఇత్యాది ఏ శుభ కార్యం తలపెట్టిన తొలుతగా గణపతిని పూజించి గణపతి ఆశీస్సులు పొందుతారు. ప్రపంచవ్యాప్తంగా హిందూ మతాన్ని ఆచరించే వారికి, గణపతి ని ఆరాధించడం అనాదిగా సంప్రదాయం. శాంతి, జ్ఞానం, శ్రేయస్సును పొంద డానికి విఘ్నలను తొలగించే ఆది దేవతగా గణపతి ని పూజించడం భారతదేశంలో బాగా ప్రాచుర్యం పొందింది. ప్రతి ఏడాది వినాయక చవితి పండుగను భాద్రపదమాసం శుక్లపక్షం చతుర్థి తిథి రోజున జరుపు కుంటారు. ఈ ఏడాది ఆగస్టు 27వ తేదీన గణేష్ చతుర్థి పండుగ జరుపుకోవాలి. ఈ పండగను దేశవ్యాప్తంగా ప్రతి ఏడాది అంగరంగ వైభవంగా జరుపుకుంటారు.

**పండుగ ప్రస్తావన :**

వినాయక చతుర్థి తిథి ఆగస్టు 26వ తేదీ మధ్యాహ్నం 1.54 గంటలకు ప్రారంభమవుతుంది. అనంతరం ఆగస్టు 27వ తేదీన మధ్యాహ్నం 3.44 గంటలకు తిథి ముగుస్తుంది. కాబట్టి ఆగస్టు 27వ తేదీ పండుగ రోజు ఉదయం 5.20 గంటల నుంచి 7.20 గంటల వరకు సింహ లగ్నం ముహూర్తం ఉంది. ఈ సమయం గణపతి పూజకు చాలా శుభకరం. తదుపరి ఉదయం 11.05 గంటల నుంచి 11.50 గంటల మధ్యలో వినాయక వ్రత కల్పం ప్రారంభిస్తే అత్యంత శుభ ఫలితాలు పొందొచ్చని పండిత ఉవాచ ఈ సమయంలో గణేశుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించి, నియమ, నిష్టలతో పూజ చేయడం వల్ల ఆ గణనాథుడి అనుగ్రహం లభిస్తుందని చెబుతున్నారు. పర్యావరణ హితమైన మట్టి వినాయకుడిని ప్రతిష్టించి పూజించడం అన్నీ విధాల ఎంతో శ్రేయస్కరం. హైదరాబాద్ లో ఖైర తాబాద్ నందు కొలువు తీరనున్న గణేష్ ఈ ఏడాది అంటే 71వ సంవత్సరం 69 అడుగుల ఎత్తుతో శ్రీ విశ్వ శాంతి మహాశక్తి గణపతిగా విఘ్నేశ్వరుడు భక్తులకు దర్శనం ఇవ్వనున్నాడు. స్వామి వారికి ఇరువైపులా కుడి పక్కన శ్రీజగన్నాథ స్వామి, శ్రీ లక్ష్మీసమేత హయ గ్రీవ స్వామి వారు.. ఎడమవైపు లలిత త్రిపుర సుందరి, శ్రీ గజ్జలమ్మ దేవి ఉండేలా రూపకల్పన చేస్తున్నారు. ప్రతియేటా అత్యంత వైభవంగా జరిగే వినాయక చవితికి ప్రతిష్టాత్మకంగా హైదరాబాద్, ఖైరతాబాద్ నందు శ్రీ విశ్వ శాంతి మహాశక్తి గణపతిగా కొలువుతీరిన శ్రీ గణ నాధుడు శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతిగా మహాపూ జలు అందుకోవడానికి సిద్ధంగా ఉండటం విశేషం.

**వినాయకచవితి పూజా విధానం:**

వినాయక చవితి రోజు వేకువనే లేచి ఇంటిని శుభ్రం చేసుకొని మామిడి ఆకుల తోరణాలతో వాకిట గుమ్మం అలంకరించుకోవాలి. కుటుంబ సభ్యులంతా తలంటుకొని స్నానం చేయాలి. పసుపు, కుంకుమ, గంధం, అగరువత్తులు, కర్పూరం, తమలపాకులు, వక్కలు, పూలు, పూలదండలు, అరటి పండ్లు, కొబ్బరి కాయలు, బెల్లం లేదా పంచదార, పంచామృతాలు, తోరము, దీపారాధన కుందులు, నెయ్యి లేక నూనె, దీపారాధన వత్తులు వినాయకుడి ప్రతిమ, 21 రకాల ఆకులు. నైవేద్యం బెల్లం, ఉండ్రాళ్ళు, పాయసం, భక్ష్యాలు. వినాయకుని పూజ దేవుని గది అందులో లేదా పరిశుభ్రమైన ప్రదేశంలో ఒక పీటవేసి, దానిపై మనం తెచ్చుకున్న వినాయకుడి విగ్రహాన్ని వుంచాలి. తెచ్చిన పూజ సామాగ్రిని కూడా అక్కడ వుంచుకోవాలి. ఆసనంపై వినాయక ప్రతిమను ఉంచి, పాలవెల్లికి పసుపు రాసి, కుంకుమతో బొట్టు పెట్టి విగ్రహం తలపైకి వచ్చేలా దాన్ని వేలాడదీయాలి. దీనిపై పత్రి వేసి నలువైపులా మొక్కజొన్న పొత్తులు, పళ్లతో అలంకరించాలి. వినాయకుడికి ఉండ్రాళ్ళు చాలా ఇష్టం. మిగిలిన భక్ష్యాలున్నా లేకున్నా వీటిని తప్పని సరిగా తయారు చేసుకోవాలి. వినాయకుడి విగ్రహం ఎదుట పీటపై కొంచెం బియ్యం పోసి దానిపై రాగి లేదా వెండి లేదా మట్టి పాత్రను వంచాలి. దానికి పసుపు రాసి బొట్లు పెట్టాలి. దానిలో కొన్ని అక్షతలు, పూలు వేసి దానిపై మామిడి ఆకులు వుంచి ఆపై కొబ్బరికాయతో కలశం ఏర్పాటు చేసుకోవాలి. ఆతరువాత పసుపు ముద్దతో ముద్దతో చిట్టి పసుపు గణపతిని తయారు చేసుకోవాలి. పూజకు ముందు ఒక గ్లాసులో చెంచా లేదా ఉద్ధరిణి వుంచుకొని పక్కన మరో చిన్న ప్లేటు పెట్టుకోవాలి. పూజ చేస్తున్నప్పుడు చేతికి పసుపు, కుంకుమలు అవుతాయి కాబట్టి చేతికింద ఒక శుభ్రమైన గుడ్డను వుంచుకుంటే బాగుంటుంది. వినాయకుని పూజలో పత్రికి ఎంతో ప్రాధాన్యత వుంది. పూజలో ఉపయోగించే 21 రకాల ఆకులు (ఏక వింశతి పత్రాలు) ఔషధ గుణాలు కలిగినవి. ఈ ఆకులతో గణపతిని పూజించడంవల్ల వాటినుంచి వచ్చే మందుల యుక్తమైన వాసనలు అనారోగ్యం బారిన పడకుండా నివారిస్తాయి. పూజ చేసిన రోజు నుండి నిమజ్జనం చేసేవరకూ తొమ్మిది రోజులు ఆ పత్రి మన పూజమందిరాల్లో వుంటుంది. కనుక అన్ని రోజులూ ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొంటుంది. ఇక వినాయకుని విగ్రహంతోబాటు పూజించిన పత్రిని కూడా నీళ్ళలో వేసినందువల్ల నదులు, చెరువుల్లోని నీళ్లు పరిశుభ్రపడుతుంది. కాలుష్యనివారణకు, ఆరోగ్య పరిరక్షణకు దోహదపడేందుగ్గానూ 21 ఔషధగుణాలున్న పత్రాలను వినాయక పూజలో నిల్వ చేస్తుంది. వాటిని వారి వారి ఆనవాయితీని అనుసరించి నదుల్లో, చెరువుల్లో ఇంకా ఇతర మార్గాల్లో నిమజ్జనం చేస్తుండటం పరిపాటి. వినాయకుడికి ఉండ్రాళ్ళు చాలా ఇష్టం. మిగిలిన భక్ష్యాలున్నా లేకున్నా వీటిని తప్పని సరిగా తయారు చేసుకోవాలి. వినాయకుడి విగ్రహం ఎదుట పీటపై కొంచెం బియ్యం పోసి దానిపై రాగి లేదా వెండి లేదా మట్టి పాత్రను వంచాలి. దానికి పసుపు రాసి బొట్లు పెట్టాలి. దానిలో కొన్ని అక్షతలు, పూలు వేసి దానిపై మామిడి ఆకులు వుంచి ఆపై కొబ్బరికాయతో కలశం ఏర్పాటు చేసుకోవాలి. ఆతరువాత పసుపు ముద్దతో ముద్దతో చిట్టి పసుపు గణపతిని తయారు చేసుకోవాలి. పూజకు ముందు ఒక గ్లాసులో చెంచా లేదా ఉద్ధరిణి వుంచుకొని పక్కన మరో చిన్న ప్లేటు పెట్టుకోవాలి. పూజ చేస్తున్నప్పుడు చేతికి పసుపు, కుంకుమలు అవుతాయి కాబట్టి చేతికింద ఒక శుభ్రమైన గుడ్డను వుంచుకుంటే బాగుంటుంది. వినాయకుని పూజలో పత్రికి ఎంతో ప్రాధాన్యత వుంది. పూజలో ఉపయోగించే 21 రకాల ఆకులు (ఏక వింశతి పత్రాలు) ఔషధ గుణాలు కలిగినవి. ఈ ఆకులతో గణపతిని పూజించడంవల్ల వాటినుంచి వచ్చే మందుల యుక్తమైన వాసనలు అనారోగ్యం బారిన పడకుండా నివారిస్తాయి. పూజ చేసిన రోజు నుండి నిమజ్జనం చేసేవరకూ తొమ్మిది రోజులు ఆ పత్రి మన పూజమందిరాల్లో వుంటుంది. కనుక అన్ని రోజులూ ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొంటుంది. ఇక వినాయకుని విగ్రహంతోబాటు పూజించిన పత్రిని కూడా నీళ్ళలో వేసినందువల్ల నదులు, చెరువుల్లోని నీళ్లు పరిశుభ్రపడుతుంది. కాలుష్యనివారణకు, ఆరోగ్య పరిరక్షణకు దోహదపడేందుగ్గానూ 21 ఔషధగుణాలున్న పత్రాలను వినాయక పూజలో నిల్వ చేస్తుంది. వాటిని వారి వారి ఆనవాయితీని అనుసరించి నదుల్లో, చెరువుల్లో ఇంకా ఇతర మార్గాల్లో నిమజ్జనం చేస్తుండటం పరిపాటి.



**వినాయక వ్రత కథ :**

వినాయక వ్రత కథ చదివేవారు, పూజలో కూర్చునేవారు ముందు చేతిలో కొద్దిగా అక్షింతలు వేసుకోవాలి. కథ పూర్తయిన తర్వాత వాటిని తమ శిరస్సుపై ఉంచుకోవాలి. పూర్వం చంద్ర వంశానికి చెందిన ధర్మరాజు దాయాదులతో మాయాజూదం వల్ల రాజ్యాన్ని, పోగొట్టుకుని.. భార్య, సోదరులతో వనవాసం చేస్తూ ఒకనాడు నైమిశారణ్యానికి చేరుకున్నాడు. అక్కడ శౌనకాది రుషులకు అనేక పురాణ రహస్యాలను బోధిస్తున్న సూతమహామునిని దర్శించి.. తనకు తిరిగి రాజ్యం పొందే మార్గం, వ్రతం ఏదైనా ఉంటే చెప్పమని ధర్మరాజు వేడుకున్నాడు. అంతట ఆ సూతమహర్షి.. శకల శుభాలను ఒసగే వినాయక చవితి వ్రతం గురించి వివరించారు. విఘ్నేశ్వరోత్పత్తి, చంద్రదర్శన దోషకారణం, శాపమోక్షం గురించి ఆ మహాముని ఇలా చెప్పసాగేను. గజాసురుడనే రాక్షసుడు తన తపస్సుచే పరమేశ్వరుడ్ని మెప్పించి.. తనను ఎవరూ వధించజాలని శక్తిని ప్రసాదించమని కోరాడు. ఆపై శివుడు తన ఉదరమునందే నివసించాలని కోరడంతో అందుకు శివుడు అతడి కుక్షియందు బందీ అయినాడు. దీంతో అసరుడు అతడు అజేయుడైనాడు. తన భర్తకు కలిగిన ఈ స్థితి పార్వతీ దేవికి చాలా దుఃఖితురాలైంది.. దీంతో జగన్మాత వైకుంఠానికి వెళ్లి విష్ణువును తన భర్తను విడిపించు ఉపాయం చెప్పమని కోరింది. విష్ణువు గంగిరెద్దుల వేషం ధరించి.. నందీశ్వరుని గంగిరెద్దుగా వెంట తీసుకొని వెళ్లినాడు. గంగిరెద్దును ఆడించి గజాసరుడ్ని మెప్పించాడు ఈ ఆనందంలో 'ఏమి కావాలో కోరుకో' అని గజాసరుడు అనగా.. అదే సమయం కోసం ఎదురుచూస్తోన్న శ్రీమన్నారాయణుడు.. నీ ఉదరమందున్న శివుడ్ని తమ వశం చేయమని అడిగాడు. తనకు అంత్యకాలము దాపురించినదని గుర్తించిన రాక్షసుడు ఆడిన మాట తప్పకుండా కుక్షియందున్న శివుని ఉద్దేశించి 'ప్రభూ శ్రీహరి ప్రభావం తో నా జీవితం ముగియుచున్నది.. ప్రాణం విడిచిన తర్వాత నా శిరస్సు త్రిలోక పూజితమగునట్లు.. నా చర్మమును నిరంతరము నీవు ధరించునట్లు అనుగ్రహించవలసింది అని ప్రార్థించి తన శరీరమును నందీశ్వరుని వశము చేశాడు. నందీశ్వరుడు ఉదరమును చీల్చి శివునికి విముక్తి కల్గించాడు. శివుడు గజాసురుని శిరస్సు, చర్మం తీసుకొని స్వస్థానోన్ముఖుడైనాడు.

తన భక్తుడైన గజాసురుని కోరిక మేరకు అతడి ఉదరంలో ఉన్న పరమేశ్వరుని శ్రీమహావిష్ణువు విముక్తి కల్పిచడంతో భర్త రాకకు పార్వతి కైలాసంలో ఎదురుచూస్తోంది. శివుడి కోసం ఎదురు చూస్తూ స్నానానికి సిద్ధమైంది. స్నానానికి వెళుతూ దేహానికి నలుగుపిండిని అద్దుకుంది. పరధ్యానంలో ఆ పిండితోనే ఓ ప్రతిమను తయారుచేసింది. చూడముచ్చటైన ఆ బాలుడికి తండ్రి ఉపదేశించిన మంత్ర సాయంతో పార్వతి ప్రాణం ప్రతిష్ఠ చేసింది. దివ్య సుందరమైన ఆ బాలుని వాకిట కాపలా ఉంచి తాను స్నానానికి వెళ్లింది. అంతలో అక్కడికి వచ్చిన శివుడిని ఆ బాలుడు అడ్డుకున్నాడు. ఆగ్రహావేశాలకు లోనైన రుద్రుడు....ఆ బాలుడి శిరస్సును తన త్రిశూలంతో ఖండించాడు. ఆ శబ్దానికి బయటికి వచ్చిన పార్వతీ దేవి, జరిగిన ఘోరం చూసి కన్నీళ్లు పెట్టుకుంది. దీంతో శివుడు... గజముఖుడి శిరస్సును తెప్పించి ఆ బాలుడికి అతికించి ప్రాణం పోసి గజాననుడు అనే నామకరణం చేశాడు. సర్వవిఘ్నాలకు ఒక అధిపతిని నియమించమని దేవతలు, మునులు, మానవులు పరమశివుని కోరతారు. ఈ విషయంలో గణపతి, కుమారస్వామి ఎవర్ని నియమించాలని ఆలోచించిన పరమేశ్వరుడు.. ముల్లోకాలలోని పవిత్ర నదులన్నింటిలో స్నానం చేసి ఎవరు ముందుగా తన వద్దకు వస్తారో వారికే ఆ ఆధిపత్యం లభిస్తుందని చెబుతాడు. దీంతో కుమారస్వామి తన నెమలివాహనంపై రువ్వున ఎగిరిపోగా.. వినాయకుడు మాత్రం తన ఎలుక వాహనంతో ముందుకు కదల్లేడు. దీంతో నారాయణ మంత్రం జపిస్తూ తల్లిదండ్రుల చుట్టూ ప్రదక్షిణ చేస్తాడు. ఆ మంత్ర ప్రభావంతో ప్రతి తీర్థంలోనూ కుమారస్వామి కంటే ముందే వినాయకుడు ప్రత్యక్షమవుతాడు. ఆవిధంగా మూడు కోట్ల నదుల్లో వినాయకుడే ముందుగా స్నానమాచరించడం చూసిన కుమారస్వామి కైలాసానికి వెళ్లి, మహిమాన్వితుడైన అన్నగారికే ఆధిపత్యం ఇవ్వమని తండ్రిని కోరతాడు. ఆ విధంగా వినాయకుడు విఘ్నాలకు అధిపతి అవుతాడు. గణేశుడి శక్తి సామర్థ్యాలను పరిశీలించి భాద్రపద శుద్ధ చవితి నాడు గణాధిపత్యం కట్టబెట్టాడు. ఆ రోజున తనకు భక్తితో సమర్పించిన ఉండ్రాళ్లు, కుడుములు, పిండివంటలు, పండ్లను సుష్టిగా తిన్న వినాయకుడి నడవటానికి ఇబ్బందిపడుతూ కైలాసం చేరుకున్నాడు.

శివుని శిరస్సుపై ఉన్న చంద్రుడు.. గణనాథుని అవస్థలు చూసి ఫక్కున నవ్వాడు. రాజదృష్టి సోకితే రాళ్లు కూడా నుజ్జవుతాయి.. విఘ్ననాథుని ఉదరం పగిలి అందులోని ఉండ్రాళ్లు, కుడుములు బయటకు వచ్చి అచేతనుడయ్యాడు. దీంతో ఆగ్రహించిన పార్వతి దేవి.. పాపాత్ముడా నీ దృష్టిసోకి నా కుమారుడు అచేతనంగా పడివున్నాడు.. కాబట్టి నిన్నుచూసివారు పాపాత్ములై నీలాపనిందలు పొందుదురు గాక అని శపించింది. పార్వతీదేవి చంద్రుని శపించిన సమయంలో సప్తఋషులు భార్యలతో కలసి యజ్ఞం చేస్తూ, అగ్నిదేవునికి ప్రదక్షిణం చేస్తున్నారు. అగ్నిదేవుడికి ఋషి పత్నుల మీద మోహం కలిగింది. కోరిక తీరక, శపిస్తారేమో అనే భయంతో అగ్ని క్షీణింపసాగాడు. భర్త కోరిక తెలుసుకున్న స్వాహాదేవి ఋషి పత్నుల రూపంలో అగ్ని దేవుడిని చేరింది. అగ్నిదేవునితో ఉన్నది తమ భార్య లేనని భ్రమపడిన సప్తఋషులు, వారిని విడిచిపెట్టారు. శాపగ్రస్థుడైన చంద్రుని చూడటం వలనే ఋషుల భార్యలు నీలాపనిందలకు గురయ్యారని దేవతలు గ్రహించారు. వీరందరూ బ్రహ్మదేవునితో కలసి కైలాసానికి వెళ్లారు. మరణించిన విఘ్నేశ్వరుడిని బ్రహ్మదేవుడు తిరిగి బతికించాడు. తర్వాత పార్వతీదేవితో 'అమ్మా నీవు చంద్రునికి ఇచ్చిన శాపం వలన ఆపద కలిగింది. కావున శాపాన్ని ఉపసంహరించుకో' అని కోరాడు. అప్పుడు పార్వతీదేవి 'ఏ రోజున చంద్రుడు విఘ్నేశ్వరుడిని చూసి నవ్వాడో ఆ రోజు చంద్రుణ్ణి చూడకూడదు' అని శాపాన్ని సవరించింది. ఆ రోజునుంచి అందరూ భాద్రపద శుద్ధ చవితి నాడు చంద్రుణ్ణి చూడకుండా జాగ్రత్తగా ఉండి, సుఖంగా ఉన్నారు. ఇలా కొంతకాలం గడిచింది. ద్వాపరయుగంలో ద్వారకలో నివాసం ఉన్న శ్రీకృష్ణుడిని ఓ నారద మహర్షి కలిశాడు. కాసేపు పిచ్చాపాటి మాట్లాడాక 'స్వామీ! ఈ రోజు వినాయక చవితి. పార్వతి శాపం కారణంగా చంద్రుని చూడకూడదు. నేను వెళ్తాను' అని కృష్ణుడికి చెప్పి నారదుడు వెళ్లిపోయాడు. ఆ రోజు రాత్రి ఎవ్వరూ చంద్రుణ్ణి చూడకూడదని పట్టణంలో శ్రీకృష్ణుడు చాటింపు వేయించాడు. శ్రీకృష్ణుడికి పాలంటే ఇష్టం. ఆ రోజు రాత్రి శ్రీకృష్ణుడు ఆవు పాలను తాగుతుండగా పాత్రలోని పాలలో చవితి చంద్రుడి ప్రతిబింబాన్ని చూశాడు. దాంతో తనకెలాంటి అపనింద వస్తుందో అని చింతించాడు. కొన్ని రోజులు గడిచాయి. సత్రాజిత్తు సూర్యుని వరంతో శమంతక మణిని సంపాదించాడు. రోజుకు పది బారువుల బంగారాన్ని ఇచ్చే ఆ మణిని తీసుకుని ద్వారకకు వెళ్లాడు. శ్రీకృష్ణుడు సత్రాజిత్తుకు అతిథి మర్యాదలు చేసి ఆ మణిని తనకు ఇవ్వమని కోరాడు. అందుకు సత్రాజిత్తు ఒప్పుకోలేదు. తర్వాత ఒక రోజు సత్రాజిత్తు తమ్ముడు ప్రసేనుడు శమంతకమణిని మెడలో వేసుకుని అడవికి వేటకు వెళ్లాడు. అడవిలో ఒక సింహం ఆ మణిని చూసి మాంసం ముక్క అనుకుని ప్రసేనుణ్ణి చంపింది. మణిని నోట కరచుకుని పోతున్న సింహాన్ని జాంబవంతుడు చంపాడు.

శమంతకమణిని కొండగుహలో ఉన్న తన కూతురు జాంబవతికి ఆట వస్తువుగా ఇచ్చాడు. మరుసటి రోజు సత్రాజిత్తు తమ్ముడి మరణవార్త విన్నాడు. శ్రీకృష్ణుడే తన తమ్ముడిని చంపి శమంతకమణిని అపహరించాడని నిందించాడు. శ్రీకృష్ణుడు అది విన్నాడు. భాద్రపద శుద్ధ చవితి రోజు చంద్రబింబాన్ని చూసిన దోషంవల్ల తన మీద నింద పడిందనుకున్నాడు. శమంతకమణిని వెదుకుతూ అడవికి వెళ్లాడు. ఒక చోట ప్రసేనుడి శవం కనిపించింది. అక్కడి నుంచి సింహం అడుగులు కనిపించాయి. వెదుకుతూ వెళ్లి ఒక పర్వత గుహలోకి ప్రవేశించాడు. అందులో ఉన్న ఉయ్యాలకు కట్టిన మణిని చూసి, దానిని తీసుకుని బయటకు రాసాగాడు. వెంటనే జాంబవతి పెద్దగా ఏడ్వసాగింది. కూతురి ఏడుపు విని జాంబవంతుడు కోపంతో శ్రీకృష్ణుడిపై యుద్ధానికి తలపడ్డాడు. వారిద్దరి మధ్య ఇరవై ఎనిమిది రోజులు యుద్ధం జరిగింది. జాంబవంతుని శక్తి తగ్గిపోయింది. తనతో యుద్ధం చేస్తున్నవాడు శ్రీరామచంద్రుడని తెలుసుకున్నాడు. త్రేతాయుగంలో జాంబవంతుడు శ్రీరాముడితో యుద్ధం చేయాలని కోరాడు. ఆ కోరికను ఇప్పుడు శ్రీకృష్ణుని రూపంలో వచ్చి తీర్చాడని గ్రహించాడు. శ్రీకృష్ణుడికి నమస్కరించి శమంతకమణితో పాటు తన కుమార్తె జాంబవతిని కూడా ఆయనకు సమర్పించాడు. శ్రీకృష్ణుడు శమంతకమణిని తెచ్చి సత్రాజిత్తుకు ఇచ్చాడు. నిజం తెలుసుకున్న సత్రాజిత్తు తనను క్షమించమని శ్రీకృష్ణుడిని వేడుకున్నాడు. తన కుమార్తె సత్యభామను ఇచ్చి వివాహం జరిపించాడు. శమంతకమణిని కూడా శ్రీకృష్ణుడికి ఇచ్చాడు. ఆ సమయంలో అక్కడకు వచ్చిన మునులు శ్రీకృష్ణుడితో 'మీరు సమర్థులు కనుక మీపై పడిన నిందను పోగొట్టుకోగలిగారు. మావంటి వారికి ఏది గతి?' అన్నారు. 'భాద్రపద శుద్ధ చవితినాడు యథావిధిగా వినాయకుని పూజించి ఈ శమంత కోపాఖ్యానాన్ని విని అక్షతలు తలపై వేసుకున్న వారికి, ఆరోజు చంద్ర దర్శనం అయినా కూడా అపనిందలు కలగవు' అని శ్రీకృష్ణుడు చెప్పాడు. ఆ నాటి నుంచి ప్రతి సంవత్సరం భాద్రపద శుద్ధ చవితి రోజు దేవతలు, మహర్షులు, మనుషులు తమ శక్తికి తగినట్లుగా గణపతిని పూజించి తమ కోరికలు తీర్చుకుంటున్నారు. ఈ కథను చదివి గాని, విని గాని తలపై అక్షతలను వేసుకొని వినాయక వ్రతాన్ని ముగించాలి. చివరగా వినాయకుని ఎదుట వీలైనన్ని గుంజీలు తీసి, సాష్టాంగ నమస్కారాలు చేయాలి. కథ పూర్తయిన తర్వాత స్వామికి మంగళహారతులు ఇవ్వాలి... అనంతరం ఉద్వాసన మంత్రం చెప్పుకోవాలి.

**శుభం భూయాత్**
**సర్వే జనః సుఖినో భవంతు.**



## నిర్మలమూర్తికి నీరాజనం

ఆది మూర్తివి నీవు
ఆది దైవము నీవు
భక్తి శక్తినిచ్చె
భావ గరిమవు నీవు
సులభ సుందరుండవు
సురులకు అండ నీవు
గరికపోచలిస్తె చాలు
విఘ్నాలు తొలగించె
ఘనుడు నీవు
గుజ్జురూపమున
గోముగా కొలువయ్యి
బుద్ధి బలమునిచ్చె
సిద్ధమూర్తివి నీవు
ఎంతకాలమైన
ఎన్ని యుగములైన
మానవాళి నిన్ను
మహిని గొలువ
ఇల్లుగట్టు వేళ
ఇంట చేరెడు వేళ
పెండ్లి పేరంటాల వేళ
శుభ సమయ వేళ
కార్యసిద్ధి నొసగి కరుణ
చూపి
భాగ్యమిచ్చె భవ్య దేవుడ
నీవు
నాట్య గణపతన్న
నామధేయము నీది
గీత గణపతన్న ఖ్యాతి
నీది
అక్షరాలను ఇచ్చి
ఆశీర్వదించె పెద్ద
మనసు నీది
నిన్ను కొలచు వారలకు
కష్టాలు తొలగించి
కాచి రక్షించు
కరుణామూర్తి నీవు
ఆరోగ్యమిచ్చి
ఆర్థిక శక్తినిచ్చి
ఆదుకోవయ్యా
ఎల్లపుడు మమ్ము
పరమభద్ర మూర్తి

- అళహరి శ్రీనివాసాచార్యులు,
సీనియర్ జర్నలిస్ట్

# ప్లాస్టిక్ ను నిషేధిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం

**గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వినాయక మట్టి ప్రతిమల పంపిణీ**

పంపిణీ చేసిన సీఐ గంగాధర్, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా




**ఆమనగల్లు, మహా:** పర్యావరణహితమైన మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని కడ్తాల్ సీఐ సిహెచ్ గంగాధర్ అన్నారు. కడ్తాల్ పట్టణానికి చెందిన గంప విశ్వనాథం దివ్య ఆశీస్సులతో గత 10 సంవత్సరాలుగా గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వినాయక మట్టి ప్రతిమలను పట్టణంలోని మిల్క్ చిల్లింగ్ సెంటర్ వద్ద భక్తులకు అందజేస్తున్నారు.. ఈ సంవత్సరం కూడా గంప లక్ష్మయ్య ట్రస్టు ద్వారా 1000 మట్టి ప్రతిమలను సీఐ గంగాధర్, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా ల చేతులమీదుగా పంపిణీ చేశారు. అంతకంటే ముందు వేద పండితుల ఆశీర్వాదం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ తీసుకున్న మంచి నిర్ణయానికి అభినందించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా అందరూ భాగస్వాములు అవ్వాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ నివారణకు చేయి చేయి కలిపి ముందుకు సాగాలన్నారు. అనంతరం ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను గంప వెంకటేష్ గుప్తా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చంద్రశేఖర్, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గంప శ్రీనివాస్ గుప్తా, అర్థం వాసుదేవ్ గుప్తా, కడ్తాల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి బి రామకృష్ణ గుప్తా, యువజన సంఘం జిల్లా నాయకులు మహేందర్ గుప్తా, జిల్లా పొలిటికల్ ఉపాధ్యక్షుడు రవికుమార్ గుప్తా, సంఘం సభ్యులు కూర వెంకటేష్ గుప్తా, సత్యనారాయణ, సిద్ధ శెట్టి రాజశేఖర్, బుగ్గారు వీరేష్, రవి, శ్రీను, వేలాంటి కృష్ణయ్య, అర్థం శ్రీను, పసుపుల వీరేష్, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు ఎర్రోళ్ల రాఘవేందర్, బిక్షపతి, శ్రీనివాసచారి, మాజీ ఎంపిటిసి చంద్రమౌళి, పిఎసిఎస్ డైరెక్టర్లు బేలి వెంకటయ్య, జంగమ్మ రమేష్, వెలగమూని సత్యం, రవీందర్ రెడ్డి, గుద్దేటి సాయికుమార్ గుప్తా, చల్లంపల్లి శ్రీకాంత్ యాదవ్, మంగళపల్లి నరసింహ, సిద్ధిగారి సురేష్, పోతుగల్ల మహేష్, కంబాలపల్లి అంజి, కొప్పు కృష్ణ, జహంగీర్ అలీ, లాయక్ అలీ, అమృతం పాండు, సోషల్ మీడియా కన్వీనర్ అండేకర్ సాయి, శ్రీధర్ పంతులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టిని దేవునిగా చేద్దాం.. భక్తిని పూజగా అర్పిద్దాం

**జిల్లా కలెక్టర్ శ్రీ. సి.నారాయణరెడ్డి**

- **ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ని నిర్మూలిద్దాం**
- **నేడు వినాయక చవితి చతుర్థిని సంతోషంగా జరుపుకుందాం**
- **మట్టి వినాయకుని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం**



**రంగారెడ్డి జిల్లా మహా:** మట్టిని దేవునిగా చేద్దాం, భక్తిని పూజగా అర్పిద్దామని, పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులను వినియోగించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ. సి.నారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి, మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... నేడు వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పర్యావరణాన్ని పరిరక్షించడానికి మట్టి గణపతులనే పూజిద్దాం అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ని నిర్మూలించే దిశగా మట్టిచే చేయబడ్డ గణనాథులను ఏర్పాటు చేసుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ వినాయక చవితికి జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజకు వినియోగించుకోవాలని, పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. వినాయక చవితి పండుగ సందర్భంగా జిల్లాలోని ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు మట్టితో తయారు చేసిన వినాయకులను వాడాలని అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను సమన్వయంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని అన్నారు. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాల వలన పర్యావరణం కలుషితం అవుతున్నదని, కాలుష్య నివారణకు, పర్యావరణాన్ని కాపాడుకోవడానికి మట్టి వినాయకులను వినియోగించాలని అన్నారు. మట్టి వినాయకులను పూజించడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏఈ వెంకటనర్సయ్య, ఏఇఎస్ ఆర్ మహేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 18 ఏళ్లు నిండకముందే చేతికి సిగరెట్లు

**మత్తుకు బానిసలు అవుతున్న మైనర్లు**

- **శివారు, నిర్మానుష్య ప్రాంతాలే అడ్డాలు**
- **జీవితాలను నాశనం చేసుకుంటున్న విద్యార్థులు**



**ఆమనగల్లు, మహా:** శ్రద్ధగా చదువుకుని ఉన్నతస్థాయికి ఎదగాల్సిన విద్యార్థులు.. మత్తుకు బానిసలుగా మారుతున్నారు. సరదాకి కొందరు.. కిక్కు కోసం మరికొందరు మత్తు ఉచ్చులో పడుతున్నారు. విద్యార్థులకు మత్తు మైకం కమ్మిస్తున్నారు. పాఠశాలలు, కళాశాలల విద్యార్థుల భవిష్యత్‌ను అంధకారంలో పడేస్తుంది. నిర్మానుష్య ప్రాంతాలు గంజాయి విక్రయానికి అడ్డాలుగా మార్చుకున్నారు. టెక్నాలజీ ప్రభావంతో యువత మత్తుకి బానిసవుతోంది. వ్యసనాలకు అలవాటు పడిన యువత మత్తు కోసం కొత్తగా అడ్డదారులు తొక్కుతున్నారు. గంజాయి, ధూమపానం, మద్యం కు కొందరు అలవాటుపడిన కొందరు జీవితాలను చిన్నాభిన్నం చేసుకుంటుంటే... మరికొందరు ఆమత్తులోనే అంతకు మించి పోకడలకు అలవాటుపడి మరింత దిగజారడం ఆందోళన కలిగిస్తుంది. మత్తు కొసం కొత్త పుంతలు తొక్కుతుంది యువత...... చదువు సంధ్యలతో, ఆటపాటలతో గడపాల్సిన బాల్యాన్ని కొందరు పిల్లలు మత్తు పదార్థాలకు బలి చేస్తున్నారు. బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాల్సిన వయసులో సిగరెట్లు, గంజాయితో దారి తప్పుతున్నారు. మత్తు కోసం ఆరాటపడుతున్న యువత పలు రకాల డ్రగ్స్ ను ఆశ్రయిస్తోంది. కిక్కు గమ్మత్తు కోసం పలు రకాల మత్తు పదార్థాల వైపు అలవాటు పడుతున్నారు. రేటు ఎక్కువైనా పర్వాలేదు కానీ మత్తు ఎక్కువ కావాలంటూ తాపత్రయపడుతున్నారు. మరీ ముఖ్యంగా సిగరేట్ల రూపంలో గం'జాయ్'కి, ఇతర మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారు. గంజాయిని సిగరెట్లలో ఎక్కించి ఎంజాయ్ చేస్తున్నారు.

**సమీపంలోని వెంచర్లు, నిర్మానుష్య ప్రాంతాలే అడ్డా**

గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల మత్తుకు అలవాటైన యువత వెంచర్లు, నిర్మానుష్య ప్రదేశాల్లో కొంత మంది యువకులు నిత్యం తమ స్నేహితులు, పరిచయస్తులతో కలిసి సేవిస్తున్నట్లు తెలుస్తోంది. యువత మొదట సరదాగా సిగరెట్లకు అలవాటుపడి ఆ తర్వాత క్రమంగా గంజాయికి, ఇతర మాదక ద్రవ్యాలకు బానిసలవుతున్నారు. మత్తు, ఆల్కహాల్, ధూమపానంతో యుక్త వయస్సులోనే అనారోగ్యం పాలవుతున్నారు. పట్టణాల్లోని నిర్మానుష్య ప్రాంతాల్లో 18 ఏళ్లలోపు బాలురు సిగరెట్లతో కన్పిస్తున్నారు. రాత్రయితే చాలు రోడ్లపై గుంపులుగా సంచరిస్తూ జులాయిలుగా ప్రవర్తిస్తున్నారు. శివారు ప్రాంతాలు అడ్డాగా చేసుకొని గంజాయి మత్తుకు అలవాటైన యువత పట్టణ శివారు ప్రదేశాల్లో ఏకాంతంగా దమ్ము కొట్టేందుకు సిద్ధపడుతున్నారు. ఉదయాన్నే కళాశాలకు అని చెప్పి బయలుదేరిన విద్యార్థులు కొందరు శివారుప్రాంతాల్లో తమ స్నేహితులతో కలిసి సేవిస్తున్నారు. ఎలాంటి నిఘా లేకపోవడంతో పాఠశాల విద్యార్థులు సైతం బహిరంగంగానే సిగరెట్లు, లిక్కర్ కొనుగోలు చేస్తున్నారు. మాదక ద్రవ్యాలను సేవించిన యువత ఆ మత్తులో గొడవలకు దిగుతూ దాడులు చేసుకుంటున్న సంఘటనలు కూడా ఉన్నాయి. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగంపై సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం తో యువకులు మరింత రెచ్చిపోయి విచ్చలవిడిగా వాడుతున్నారు. వీటిపై నిఘా ఏర్పాటు చేయకపోతే మరింత మంది యువకులు మత్తు పదార్థాలకు బానిస అయ్యే ప్రమాదం ఉంది. ఇటువంటి అలవాట్లు పట్ల ముఖ్యంగా...యుక్త వయస్సులో ఉన్న తమ పిల్లల పట్ల కుటుంబ, సభ్యులు, తల్లిదండ్రులు నిర్లక్ష్యం నిక్కచ్చిగా కనిపిస్తుంది. అది మంచి చేస్తుందా? జీవితానికి చెడు తల పెడుతుందా? అన్న ఆలోచన చేయలేని వయస్సు పిల్లల దిన చర్యలను తల్లిదండ్రులు గమనించ లేకపోవడం పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతుంది. తమ పిల్లల ప్రవర్తనను ఉగ్రంగా మార్చే గంజాయి, మాదక ద్రవ్యాల మత్తు పిల్లల భవిష్యత్తు ను చిత్తు చేయక ముందే తల్లిదండ్రులు మేల్కోవాలి. ఈ మాయదారి మత్తు పాఠశాల, కళాశాల విద్యార్థులు బానిసలుగా మారకముందే పాఠశాలల్లో ఉపాధ్యాయులు, యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలి. బంగారు భవిష్యత్తు కోసం శ్రమించాల్సిన యువకులు తెలియని ఆనందం అంటూ గంజాయిని గుప్పుమనిపిస్తున్నారని, ఆ ఘాటు పొగ మధ్యలో జీవితాన్ని నాశనం చేసుకుంటున్నామని యువకులు, విద్యార్థులు ఆలోచించాలి. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలను నిత్యం వాడటం వల్ల బానిసలవుతున్న యువకులు చివరకు అది లేకపోతే ఉండలేని పరిస్థితి ఏర్పడింది యువకులు తెలియని ఆనందం అంటూ గంజాయిని గుప్పుమనిపిస్తున్నారని, ఆ ఘాటు పొగ మధ్యలో జీవితాన్ని నాశనం చేసుకుంటున్నామని యువకులు, విద్యార్థులు ఆలోచించాలి. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలను నిత్యం వాడటం వల్ల బానిసలవుతున్న యువకులు చివరకు అది లేకపోతే ఉండలేని పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే మత్తుకు లోనై వారు దాని వల్ల డిప్రెషన్ లోకి వెళ్లడం, యాంగ్జైటీకి లోనుకావడం, మతి భ్రమించడం వంటి లక్షణాలతో బాధపడుతున్నారు. ఇప్పటికైనా బాధ్యత గల వారు స్పందించి గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల విక్రేతలను పట్టుకుని కఠిన చర్యలు తీసుకొని విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, గంజాయి అడ్డాలను గుర్తించి నిఘా పెంచాలని, గంజాయి దమ్ము కొడుతున్న యువకులను గుర్తించి ప్రత్యేక కౌన్సిలింగ్ ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.



# హైకోర్టు ఉత్తర్వులను పాటించాలి

**ఆదిభట్ల సీఐ రవికుమార్**

**గణేష్ మండపాల నిర్వాహకులకు సూచన**
**నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**రంగారెడ్డి జిల్లా మహా:** ఆదిభట్ల పోలీసు స్టేషన్ పరిధిలో గణేశ్ మండపాల నిర్వాహకులకు, సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ ప్రభుత్వ నిబంధనలను పాటించాలని సూచించారు. సిఐ మాట్లాడుతూ... గణపతి చతుర్థి నవరాత్రులు, నిమజ్జనం సమయాలలో రాష్ట్ర హై కోర్ట్ యొక్క ఉత్తర్వుల ప్రకారం, మ్యూజిక్ పరికరాల ద్వారా పెద్ద పెద్ద శబ్ధాలు చేయడం, డీజేలు వాడటం, ఇతర శబ్ద కారకాల ద్వారా ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా శబ్దాలు చేయడం, రోడ్ల మీద పెద్ద పెద్ద శబ్దాలతో పటాకులు (క్రాకర్స్) పేల్చడం నిషేధం ఉన్నందున, నిబంధనలు పాటిస్తూ, ఉత్సవ కమిటీ నిర్వాహకులు పండుగను ఆనందంగా సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. విద్యుత్ అధికారుల అనుమతి లేకుండా విద్యుత్ వాడకాన్ని చేయకూడదని, లైన్మెన్ లేదా జూనియర్ లైన్మెన్ అనుమతితో వాడుకోవాలని అన్నారు. ఎవరైన హైకోర్టు ఉత్తర్వులు అతిక్రమించి శబ్ద కాలుష్యానికి పాల్పడినట్లు అయితే వారిమీద చట్ట ప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుందని, మండపం నిర్వాహక కమిటీ దీనికి పూర్తి భాధ్యత వహించాల్సి ఉంటుందని సిఐ హెచ్చరించారు.

# సిపిఎం నేతల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

**తుర్కయాంజాల్ అంబేద్కర్ చౌరస్తాలో నిరసన**

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మున్సిపల్ కార్యదర్శి డి కిషన్**



**రంగారెడ్డి జిల్లా మహా:** సీలింగ్ పట్టా రైతులకు ప్రభుత్వం వెంటనే పాస్ పుస్తకాలను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తుర్కయాంజాల్ చౌరస్తాలో నిరసన చేశారు. అబ్దుల్లాపూర్ మెట్ మండలం, అనాజ్ పూర్ గ్రామం రైతులతో కలిసి సీలింగ్ భూములను పరిశీలించేందుకు ర్యాలీగా వెళ్తున్న, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, ఏర్పుల నర్సింహ, పార్టీ జిల్లా నాయకులను, స్థానిక రైతులను, ప్రజలను పోలీసులు అప్రజాస్వామికంగా అరెస్టులను చేయడాన్ని ఖండిస్తూ, మంగళవారం తుర్కయాంజాల్ మున్సిపల్ కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, తుర్కయాంజాల్ మున్సిపల్ కార్యదర్శి డి కిషన్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య పాలన కొనసాగిస్తామని అధికారంలోకి వచ్చి, ఇప్పుడు నియంతృత్వంగా వ్యవహరించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. స్థానిక రైతులు న్యాయబద్ధంగా వారికి 1991లో అప్పటి ప్రభుత్వం 125 మంది రైతులకు, సీలింగ్ భూముల పట్టాలు ఇచ్చిందనీ అందులో కొందరికి పట్టా పాస్ పుస్తకాలు సైతం ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం కొత్త రెవెన్యూ చట్టం తెచ్చిన తర్వాత పాస్ పాస్ పుస్తకాలు ఇవ్వకుండా, రైతుల వివరాలను ఆన్ లైన్ లో చేర్పించకుండా తాత్సారం చేస్తూ, ఇప్పుడు భూముల ధరలు పెరగడంతో కొందరు రాజకీయ నాయకులు, అధికారులతో కుమ్మక్కై పేదల భూములను లాక్కునే విధానం, పేదలకు జరిగే అన్యాయమని అన్నారు. ఈ విషయంపై రైతులకు న్యాయం చేయాలని ప్రజాస్వామ్య బద్ధంగా, శాంతియుతంగా ర్యాలీ తీస్తుంటే పోలీసులు నిబంధకాండను కొనసాగించి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీతో పాటు పార్టీ నాయకులను, రైతులకు అరెస్టులు చేయడం అప్రజాస్వామికం అని అన్నారు. వెంటనే రైతులకు న్యాయం చేయాలని, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు బడుగు శంకరయ్య, అరెడ్ల మాధవరెడ్డి, ఐతరాజ్ కృష్ణ, పగిల్ల మధు, ప్రశాంత్, చిట్టిబాబు, కృష్ణ, సోమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# టీచర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలి

**ప్రీస్కూల్లో అంగన్వాడీలకే అప్పగించాలి**




**షాద్ నగర్, మహా:** ఈరోజు సిఐటియు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ షాద్ నగర్ ప్రాజెక్ట్ మహాసభ పెన్షనర్ భవన్ లో నిర్వహించడం జరిగింది సిఐటియు సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎన్ రాజు, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా కార్యదర్శి కవిత హాజరై వారు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ టీచర్స్ ఆయాల సమస్యలపై ఎన్నికల ముందు వారి సమస్యలపై సమ్మెబాట పట్టి వారి సమస్యలు పరిష్కరించాలని ఆందోళన పోరాటాలు చేస్తున్న సందర్భంలో ప్రస్తుతం అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్స్ ఆయాలకు వేతనం. 26000 పెంచుతామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది. ఇన్సూరెన్స్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ అంగన్వాడి నూతన భవనాలు లాప్టాప్స్ పని భారం అనేక సమస్యలు పరిష్కరిస్తామని వాగ్దానం ఇవ్వడం జరిగింది వాటిని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. ఇప్పటికీ రెండు సంవత్సరాల కాలం గడుస్తోంది ఇకనైనా వెంటనే అంగన్వాడీ టీచర్స్ ఆయన సమస్యలు పరిష్కరించకపోతే మనమందరం మన హక్కుల కోసం ఆందోళన పోరాటాలకి సిద్ధం కావాలని విజ్ఞప్తి చేశారు

**అంగన్వాడి షాద్ నగర్ ప్రాజెక్ట్ నూతన కమిటీ ఎన్నిక**

అధ్యక్షురాలు జయమ్మ, కార్యదర్శి ఊర్మిళ, కోశాధికారి శ్రీదేవి, ఉపాధ్యక్షురాలు అరుణ. జయమ్మ సహాయ కార్యదర్శి సంతోష .జయమ్మ కమిటీ సభ్యులు. 20 మంది మొత్తం కమిటీ 27 మందితో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు. బి. సాయిబాబా.బి. శ్రీనివాస్ వ్యకా స జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనునాయక్ హాజరయ్యారు.



# తాగు నీటీ పైప్ లైన్ సరిచేయాలని వినతి

**ఆమనగల్లు, మహా:** తలకొండపల్లి మండలం వెల్జాల గ్రామంలోని ప్రజల దాహార్తిని తీర్చే తాగునీటి బోరు పైప్ లైన్ సరిచేయాలనీ బీజేపీ గ్రామ నాయకులు బొద్దుపల్లి వెంకటయ్య, బిజెపి పార్టీ బూత్ అద్యక్షుడు కల్వకోలు యాదగిరి గ్రామ పంచాయతీ కార్యదర్శి శరత్ కు వినతిపత్రం అందజేశారు. తాగునీటి మెయిన్ పైపులైన్ పగిలిపోవడంతో తాగునీరు వృథాగా పోతుందని, అధికారులు స్పందించి పగిలిన పైపులైన్‌కు త్వరిత గతిన మరమ్మతు చేయించాలని కోరారు. ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పోషమోని రాజు పాల్గొన్నారు

# మైసిగండి హుండీ ఆదాయము రూ.22 లక్షలు



**ఆమనగల్లు, మహా :** కడ్తాల మండల పరిధి మైసిగండి మైసమ్మ దేవత శివాలయ రామాలయ హుండీ రూ.22,48,653/లక్షల ఆదాయం వచ్చినట్లు ఈవో స్నేహలత తెలిపారు. జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ ఎ చంద్రశేఖర్, ఆలయ ఫౌండర్ ట్రస్ట్ లక్ష్మీ శిరోలి, ఈవో స్నేహలత ఆధ్వర్యంలో 90 రోజులకు గాను భక్తులు హుండీలో వేసిన నగదు లెక్కింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ పి భాస్కర్ అరుణ్, ఉప ప్రధాన అర్చకులు మాదారం యాదగిరి, సిబ్బంది క్రిష్ణ, చంద్రయ్య, రాములు, శ్రీనివాసులు, ఆనంద్, వెంకటరమణ, పత్యానాయక్, హర్షవర్ధన్, వెంకటేష్, బీబీచారి, శ్రీను, అన్నపూర్ణ సేవా ట్రస్ట్, కెనరా బ్యాంకు సిబ్బంది లక్ష్మి నారాయణ, పోలిస్ సిబ్బంది, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదిపై దాడికి నిరసనగా విధుల బహిష్కరణ



**ఆమనగల్లు, మహా:** హైదరాబాద్లోని కూకట్పల్లికి చెందిన న్యాయవాది తన్నీరు శ్రీకాంత్పై జరిగిన దాడిని నిరసిస్తూ ఆమనగల్లు జూనియర్ కోర్టు ఆవరణలో న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు అండేకర్ యాదిలాల్, ప్రధాన కార్యదర్శి దుద్దు ఆంజనేయులు, ఉపాధ్యక్షులు రామకృష్ణ, సాంస్కృతిక కార్యదర్శి శేఖర్, లైబ్రరీ సెక్రెటరీ వసుప్పుల మల్లేష్, సీనియర్ న్యాయవాది వెంకట్ గౌడ్, ఎగిరిశెట్టి మల్లేష్, గణేష్ గౌడ్, మల్లేష్, సంతోష్, జగన్ గౌడ్, బీక్య నాయక్, శ్రీనివాస్, సర్దార్ నాయక్, తిరుపతయ్య, మహేష్ తదితరులున్నారు.




# ప్రజలే ప్రాణమని నమ్మిన నేతకు అశ్రునివాళి

**మండల పార్టీ అధ్యక్షులు కావలి సురేష్**

**నేరేడు జిల్లా ప్రతినిధి మహా:** ప్రజలే ప్రాణమని నమ్మిన ప్రజల కోసం నిరంతరం సేవలందించిన గొప్ప నాయకున్ని కోల్పోవడం బాధాకరమని, సురవరం సుధాకర్ రెడ్డి మరణం సిపిఐ పార్టీకే కాదు ఈ దేశ ప్రజలకు తీరని లోటు అని అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం, ముకునూరు గ్రామ శాఖ ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన, సిపిఐ మండల కార్యదర్శి కావలి సురేష్ మాట్లాడుతూ... ప్రజలే ప్రాణమని నమ్మిన ప్రజల కోసం నిరంతరం సేవలందించిన గొప్ప నాయకున్ని కోల్పోవడం బాధాకరమని, ఆయన మరణం సిపిఐ పార్టీ కే కాదు ఈ దేశ ప్రజలకు తీరని లోటు అని అన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి నల్లగొండ పార్లమెంటు సభ్యులుగా ఉన్న సమయంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి చేసిన అభివృద్ధిని గుర్తుచేసుకున్నారు. ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ సందర్భంగా సురవరంను గుర్తుచేసుకుని, ప్రజలు భావోద్వేగానికి లోనయ్యారు. పార్టీలకతీతంగా ప్రజల కోసం పనిచేసిన వ్యక్తి సురవరం సుధాకర్ రెడ్డి అని అన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి విద్యార్థి దశ నుండి కమ్యూనిస్ట్ సిద్ధాంతాలను అలవర్చుకున్నారని అన్నారు. సిపిఐ పార్టీ అనుబంధ సంస్థ అయినా విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ అధ్యక్షులుగా ఆయన సేవలందించారని తెలిపారు. విద్యార్థి దశ నుండి పోరాటాలు చేస్తూ అంచెలంచెలుగా ఎదుగుతూ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని అన్నారు. కమ్యూనిస్ట్ సిద్ధాంతాలతో నిరంతరం ప్రజల కోసమే శ్రమించిన గొప్ప నాయకుడు సురవరం అని కొనియాడారు. ఈ దేశం ఒక గొప్ప నాయకున్ని కోల్పోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో శివరాల యాదయ్య, లక్ష్మయ్య, శివరాల సూర్యం, జంగయ్య, సీతయ్య, లక్ష్మణ్, పులి ఎట్టయ్య, పంది బిక్షమయ్య, దొడ్డి మారయ్య, రమేష్, శ్యామల, రాజయ్య, మంగలి సత్తయ్య, కాకి ఎట్టయ్య, సుక్క పెంటయ్య, ఒంటెద్దు రామనాద్రి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా అందించాలి


**బీజేపీ ఆధ్వర్యంలో ఇంచార్జి తహసిల్దార్ కు వినతి**



**ఆమనగల్లు, మహా:** రైతులకు యూరియా, రసాయన ఎరువుల కొరత ఉందని కోరుతూ, రైతాంగానికి సరిపడా యూరియా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఎర్రవోలు శ్రీనివాస్ అన్నారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నిరసిస్తూ మంగళవారం ఎర్రవోలు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో ధర్నా చేపట్టి ఇంచార్జి తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎర్రవోలు శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తిగా విస్మరించిందన్నారు. రైతులకు యూరియా అందక తీవ్ర ఇబ్బందులుపడుతున్నారని, ఫర్టిలైజర్స్ దుకాణదారులు యూరియా కొరత సృష్టిస్తూ అధిక ధరలకు విక్రయిస్తున్నారని తహసిల్దారు కు వివరించారు, ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని ఎరువుల కొరత లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు వరికుప్పల శ్రీనివాస్, ఎస్టీ మోర్చా మండల నాయకులు లాలునాయక్, రైతు కడారి వెంకటయ్య, ఓర్సువెంకటేష్, ఆయిల్ శ్రీనివాస్ గౌడ్, వరికుప్పల శ్రీకాంత్, బిక్య నాయక్, కడారి నరసింహ, బండ శివ, నేనావత్ దేవుల నాయకులు పాల్గొన్నారు.

# యూరియాను సకాలంలో రైతులకు అందించాలి

**చేవెళ్ల నియోజకవర్గం సిపిఐ కన్వీనర్ కే రామస్వామి.. రాష్ట్ర రైతు సంఘం పిలుపుమేరకు ధర్నా**



**రంగారెడ్డి జిల్లా మహా:** యూరియా సకాలంలో సరఫరా చేయాలని కోరుతూ అన్ని మండల, జిల్లా డివిజన్ కేంద్రాల్లో ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఇచ్చిన పిలుపుమేరకు చేవెళ్లలోని ఆర్డిఓ డివిజన్ కార్యాలయం వద్ద, రైతు సంఘం నియోజకవర్గ సభ్యులు ఎం సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చేవెళ్ల నియోజకవర్గం కన్వీనర్ కే రామస్వామి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం ప్రభు లింగం ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ... ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని, రైతులకు యూరియా సకాలంలో అందించాలని, యూరియా దొరకక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నకిలీ ఎరువులను నకిలీ మందులను తక్షణమే అరికట్టాలని, రైతు సంక్షేమం కోసం సబ్సిడీలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వాలు రైతులకు సబ్సిడీ తీసేయడం భావ్యం కాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రైతు నాయకులు ఎం సత్తిరెడ్డి, పాపయ్య, మహిళా రైతులు వెంకటమ్మ, గంగోత్రి, దేవి, లలిత తదితరులు పాల్గొన్నారు.

# సమస్య పరిష్కారం చేయలేరా.. సాధ్యం కాదా.?

- వర్షం పడితే సాగర్ రహదారిపై రోజుల తరబడి నీటి నిల్వలు
- పట్నం శివారు శివాలయం వద్ద మలుపు ప్రమాదాలకు దారి
- పలుమార్లు అధికారులను కలిసిన పరిష్కారం శూన్యం






**రంగారెడ్డి జిల్లా మహా:** వర్షం పడితే రోజుల తరబడి సాగర్ రహదారిపై నీరు నిలిచి కుంటను తలపిస్తుంది. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలో సాగర్ రహదారి, అంబేద్కర్ చౌరస్తాలో రోడ్డుపై నిలిచిన నీరు రోజుల తరబడి అలా ఉండడంతో మురుగునీరుగా మారి దుర్వాసన వెదజల్లుతున్నా, మున్సిపల్ అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు. మున్సిపల్ అధికారులకు, సిబ్బందికి, దుకాణాల యజమానులు పలుమార్లు విన్నవించుకున్న సమస్యపై ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడుతున్నారు. ఈ నీటి నిల్వ కారణంగా వినియోగదారులు రాలేక రాబడి తగ్గిందని, దీంతో షట్టర్ల కిరాయి కట్టలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.

**సాగర్ రహదారి కావడంతో ట్రాఫిక్ సమస్య...**

సాగర్ రహదారిపై నీటి నిల్వ ఉండడంవల్ల వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, రహదారి కావడంతో హైదరాబాద్ నుంచి నాగార్జునసాగర్ వంటి దూర ప్రాంతాలకు, ఈ రహదారి గుండా కొన్ని వందల వాహనాలు తిరుగుతూ ఉంటాయి. ఈ కారణంగా ట్రాఫిక్ సమస్య తలెత్తడం జరుగుతుంది. దుకాణ సముదాయాలకు వెళ్లే వినియోగదారులు, రోడ్డుపై నీరు ఉండడంతో వాహనాలు రోడ్డు మధ్యలో నిలపడంతో ట్రాఫిక్ సమస్య మరింత జటిలంగా మారుతుందని, ఈ సమస్యకు పరిష్కారం కోసం అధికారులు ప్రత్యేక చొరవ చూపి పూర్తి చేయాలని స్థానికులు, దుకాణం సముదాయ యజమానులు కోరారు.

**పట్నం శివారు, శివాలయం వద్ద మలుపు ప్రమాదాలకు దారి..**

ఇబ్రహీంపట్నం నాగంపల్లి విజయవాడ హైవేను కలిపే రోడ్డు మార్గంలో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. ఇబ్రహీంపట్నం శివారు నాగంపల్లి వెళ్లే దారిలో శివాలయం వద్ద మూల మలుపు ప్రమాదాలకు దారితీస్తుంది. రోడ్డు పక్కన గుంపులుగా చెట్లు పెరగడంతో అటుగా వచ్చే వాహనాలు కనిపించక, ఇటు నుంచి వచ్చే వాహనాలతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ సమస్యపై మున్సిపల్ అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా వారు పెడచెవిన పెడుతున్నారు. సమస్య పరిష్కారం చేయలేరా...సాధ్యం కాదా.? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు దృష్టి సారించి ప్రజా సమస్యలను పరిష్కరించాలని పలువురు కోరుచున్నారు. వర్షం వచ్చినప్పుడు రోడ్డుపై నీరు నిలవడంతో దుకాణాలకు రావడానికి వినియోగదారులు ఇబ్బందులు పడుతున్న కారణంగా, అమ్మకాలు సరిగా జరగక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, మున్సిపల్ అధికారులు ఈ యొక్క నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నామని దుకాణ సముదాయ యజమాని యాదగిరి అన్నారు.

# మట్టి వినాయకుడిని పూజిద్దాం...

## పర్యావరణాన్ని పరిరక్షిద్దాం:రాష్ట్ర ఎఫ్ఎస్సీ చైర్మన్ గోలి



**ఆమనగల్లు, మహా:** ప్రతి ఒక్కరు మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి అన్నారు. వినాయకచవితిసందర్భంగా ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా వినాయకుడిని పూజించడం ఆనాదిగా సాంప్రదాయంగా వస్తోందన్నారు.అనేక రసాయనాలు,రంగులను మేళవించి రూపొందించిన వినాయక ప్రతిమలను పూజించి అనంతరం నిమజ్జనం చేయడం వల్ల పర్యావరణం దెబ్బతిని అనేక సమస్యలనుఎదుర్కొవాల్సి వస్తుందన్నారు.కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని ఇండ్లలో గణపతిని పూజించేవారంతా మన పురాతన,శాస్త్రోతమైన సంప్రదాయ మట్టి వినాయకులను పూజించాలని, రసాయన రంగులతో కూడిన ప్లాస్టర్ అఫ్ పారిస్ తో తయారు చేసిన విగ్రహాలు నీటిలో కరగవనీ,మట్టితో చేసిన విగ్రహాలు అయితే వెంటనే రెండు లేదా మూడు గంటలలో కరగడం జరుగుతుందన్నారు. .పర్యావరణ హితం కోరే ప్రతి ఒక్కరు మట్టి వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు.మనలో ప్రతి ఒక్కరు మట్టి గణపతి విగ్రహాలపై విస్తృతంగా ప్రచారంచేయాలన్నారు.ప్రతి ఒక్కరు ఈ పండుగ రోజు మట్టి వినాయక విగ్రహాలు ఇంట్లో ఏర్పాటు చేసుకొని పర్యావరణాన్ని కొంత మేర కాపాడాలని కోరారు.మన పూర్వీకులు చెరువు మట్టితో వినాయక విగ్రహాన్ని తయారుచేసి తిరిగి అదే చెరువులో నిమజ్జనం చేసేవారని,మన పండుగల్లోని పరమార్థం.మన ఆరోగ్యం,ప్రకృతిని కాపాడుకోవడమేనని, గణపతి నవరాత్రుల సందర్భంగా పందిళ్లలో పూజించిన భారీ వినాయక విగ్రహాలను నిమజ్జన సమయంలో అధికారులు సూచనలను పాటించి నిమజ్జనాన్ని చేసేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలన్నారు.




# మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ...

**రాజేంద్రనగర్ మహా ;** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వినాయకుని దేవాలయ ఆవరణలో మహర్షి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోన్నెమొల్ల శ్రీనివాస్, ఆర్జిఐ, సీఐ బాలరాజు తో కలిసి మట్టి వినాయకుని ప్రతిమలను పంపిణీ చేశారు. సిఐ బాలరాజు మాట్లాడుతూ మట్టి ప్రతిమలను పెట్టడం వల్ల పర్యావరణాన్ని కాపాడినట్టు ఉంటుందన్నారు. రంగురంగుల వినాయకుని ప్రతిమల వల్ల నిటి కాలుష్యం అవుతుంది. మట్టి వినాయకుని ప్రతిష్ట చేయాలి. పర్యావరణాన్ని కాపాడాలన్నారు. కార్యక్రమంలో నందు, మురళి గౌడ్, పరంధాములు, అశోక్, జయసింహ, నరేందర్, హరికృష్ణ, రమేష్ రాథోడ్, నరసింహ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బంకమట్టి విగ్రహాల పంపిణీ



**ఆదిలాబాద్ మహా :** గణేష్ ఉత్సవాల నేపథ్యంలో పర్యావరణ హితం కోసం బంకమట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేసారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని టీటీడీసీ లో కేంద్రం, కాలుష్య నియంత్రణ బోర్డు సమన్వయంతో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొని 2000 ఎస్ హెచ్ జీ గ్రూపులకు , 1000 మంది మెప్మా ఆర్పీలకు బంకమట్టి విగ్రహాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించేందుకు, నదులలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల నిమజ్జనం వల్ల కలిగే హానిని నివారించేందుకు దోహదపడుతుందని అన్నారు.పర్యావరణ పరిరక్షణకు భాగస్వాములవుతున్న ప్రతి ఒక్కరికి నిర్వాహకులుకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ రవీందర్ ,బీసీ సంక్షేమాధికారి రాజలింగు, సంక్షేమ సిబ్బంది, కాలుష్య నియంత్రణ బోర్డు సమన్వయకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# గ్రామర్ హైస్కూల్లో అలరించిన గోకులాష్టమి వేడుకలు

**ఆమనగల్లు, మహా:** ఆమనగల్లు పట్టణంలోని ఆమనగల్లు గ్రామర్ హై స్కూల్ లో మంగళవారం నిర్వహించిన గోకులాష్టమి వేడుకలు చూపర్లను విశేషంగా ఆకట్టుకున్నది. చిన్నారులు గోపిక చిన్నికృష్ణుల వేషధారణలతో సందడి చేశారు. పలు దాండియా గీతాలపై నృత్యం చేసి ఆకట్టుకున్నారు. అనంతరం ఉట్ల కార్యక్రమం చేపట్టి వేడుకలు ముగించారు. కార్యక్రమంలో యాజమాన్యం బి ప్రదీప్ కుమార్, శివలింగం , ఆమనగంటి సంజీవ్ కుమార్ , కోట్ల వెంకటేష్ ఉపాధ్యాయ బృందం సుమతి నికిత, గీతాంజలి, మౌనిక ,రమేష్ మహేష్ ,మానస,జ్యోతి,అనూష, సునీత, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలపై అవగాహనా సదస్సు




**నిర్మల్ మహా :** నిర్మల్ జిల్లా మామడ మండలంలోని పోన్కల్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జిల్లా న్యాయమూర్తి రాధిక ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో విద్యార్థులచే అవగాహనా ర్యాలీ చేపట్టారు. ఎక్కడైనా 18 సంవత్సరాలలోపు పిల్లలకి పెళ్లి జరుగుతున్నట్లు సమాచారం ఉంటే పాఠశాల ఉపాధ్యాయులకు, అంగన్వాడీ కార్యకర్తలు లేదా 1098 నంబర్ కి సమాచారం ఇవ్వాలని న్యాయమూర్తి రాధిక కోరారు. తను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకొని సైంటిస్ట్ అవుతాననుకున్నానని కానీ లాయర్ తర్వాత న్యాయమూర్తిని అయ్యానని విద్యార్థులు కూడా ఒక లక్ష్యం పెట్టుకుని చదవాలని అన్నారు. తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.వయసు వచ్చిన తర్వాతనే వివాహాలు చేయాలని, బాల్య వివాహాలు చేస్తే అనేక అనర్థాలు వస్తాయన్నారు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.



# పీవీ నరసింహారావు ఎక్స్‌ప్రెస్ ఫ్లైఓవర్ పై కారు బోల్తా

**రాజేంద్రనగర్ మహా ;** రాజేంద్రనగర్ పీవీ నరసింహారావు ఎక్స్ప్రెస్ ఫ్లేయర్ పై కారు బోల్తా పడింది ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. శంషాబాద్ నుండి మెహేంది పట్నం వైపు వెళ్తున్న టీఎస్ 13 ఈ వై 3689 ఎక్స్ ఎల్ యు 300 కారుని మమ్మద్ ఖలీల్ (24) అతివేగంగా నిర్లక్ష్యంగా నడిపిస్తూ డివైడర్ను ఢీకొని పిల్లర్ నెంబర్ 212 వద్ద బోల్తా పడింది. కారు డ్రైవర్ మహమ్మద్ ఖలీల్ ను కారులోంచి బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. ట్రాఫిక్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ ని క్లియర్ చేశారు.

# నానో యూరియాను వినియోగించండి

## వ్యవసాయ అధికారి రామకృష్ణ



**కుమరం భీం ఆసిఫాబాద్ మహా :** రైతులు నానో యూరియాను వినియోగించాలని వ్యవసాయ అధికారి రామకృష్ణ సూచించారు. మంగళవారం దాహేగాం వ్యవసాయ కార్యాలయం పరిధిలో జరిగిన అవగాహన సమావేశంలో ఆయన రైతులకు నానో యూరియా వాడకం వల్ల కలిగే ప్రయోజనాలను విపులంగా వివరించారు.రామకృష్ణ మాట్లాడుతూ సాధారణ యూరియాతో పోలిస్తే నానో యూరియా ఖర్చు చాలా తక్కువగా ఉంటుందని వాడటానికి సులభంగా ఉండటమే కాకుండా నీరు, నేల మరియు పర్యావరణానికి ఎలాంటి కాలుష్యం కలిగించదని తెలిపారు. ఇకపుడు, ఇప్పటికే నానో యూరియాను పంటలలో ఉపయోగించి మంచి ఫలితాలు సాధించిన ఒక ఉత్తమ రైతు అనుభవాలను సమావేశంలో పంచుకున్నారు. రైతుల పంట ఉత్పాదకత పెరగడమే కాకుండా, ఎరువుల ఖర్చు గణనీయంగా తగ్గిందని ఆయన వివరించారు. రైతులు సాగు సంబంధిత ఏవైనా సందేహాలు, సమస్యలు ఎదుర్కొంటే నేరుగా వ్యవసాయ శాఖను సంప్రదించమని అధికారి రామకృష్ణ పిలుపునిచ్చారు.నానో యూరియా వినియోగం రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ఒక నూతన ఆవిష్కరణగా నిలుస్తుందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో లు వంశీ, ఆనంద్ తో పాటు అనేక మంది రైతులు పాల్గొన్నారు.



# పంటపొలాల పరిశీలన

**ఆదిలాబాద్ మహా :** జిల్లా కలెక్టర్ రాజర్షి షా మంగళవారం సిరికొండ మండలలో పర్యటించారు. ఇటీవలే ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పత్తి, మొక్క జొన్న పంటలను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. మండలంలో దాదాపుగా 7,8 ఎకరాలలో నష్టపోయిన పంట వివరాలను అడిగి తెలుసుకున్నారు.చిక్ మాన్ ప్రాజెక్ట్ నుండి వస్తున్న నీటిప్రవాహానికి గేటు లేకపోవడంతో నీరు పంటలోకి చేరుతున్నదని, గేటు ఏర్పాటు చేయాలని రైతులు కోరారు. ప్రాథమిక సహకార వ్యవసాయ కేంద్రాన్ని సందర్శించి యూరియా స్టాక్, ఈ పాస్ యంత్రాల పనితీరు పరిశీలించారు. రైతులు క్యూ లైన్ కట్టకుండా జాగ్రత్తలు పాటించాలని, ఒకేసారి ఎక్కువ మొత్తం లో యూరియా కొనకుండా అవసరమైనంత వరకు మాత్రమే తీసుకోవాలని సూచించారు. యూరియా కొరత లేదన్నారు.అనంతరం కేజీబీవీ సిరికొండ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. మధ్యాహ్న భోజన సమయంలో పిల్లలతో మాట్లాడారు. మెనూ ప్రకారమే భోజనం అందిస్తున్నట్టు గమనించి సంతృప్తి వ్యక్తం చేశారు.పాఠశాలలో పిల్లల హాజరు శాతం ఎక్కువగా ఉండే విధంగా చూడాలని అదేశించారు.కలెక్టర్ వెంట తహసీల్దార్ తుకారాం, ఎంపీడీవో, ప్రిన్సిపల్ సంధ్యారాణి, వ్యవసాయాధికారి శ్రీధర్ స్వామి, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు

### ఎల్బీనగర్ డివిజన్ పోలీస్,రాచకొండ కమీషనరేట్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందికి

# గణేష్ మట్టి విగ్రహాల ప్రతిమల పంపిణీ

## ఈకో ప్రేండ్లీ గణేష్ లను ఏర్పాటు చేసేలా అవగాహన పెంచాలని సిబ్బందికి సూచించిన డీసీపీ ప్రవీణ్ కుమార్



**ఎల్బీనగర్,మహా:** మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకొని పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందని ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్ అన్నారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని వాస్విక్ ఫౌండేషన్ ఎల్బీనగర్ డివిజన్ మరియు రాచకొండ కమీషనరేట్ పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో డివిజన్ పోలీస్ సిబ్బందికి గణేష్ మట్టి విగ్రహాల ప్రతిమలను మంగళవారం డిసిపి ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకొని పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందని,మట్టి వినాయకులను పూజించాలని అవగాహన మన నుండే వెళ్లాలని ఆలోచనతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.మట్టి గణేష్ విగ్రహాలను పూజించడం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడవచ్చునని ఆయన వివరించారు.రంగులు ఉపయోగించి తయారు చేసిన గణపతి విగ్రహాల వలన పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుందని, పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ప్రశాంతత వాతావరణంలో మట్టి గణపతిని పూజించే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. బాధ్యత యుతంగా రాబోయే నిమజ్జన కార్యక్రమాన్ని సమర్ధంగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి బి.కోటేశ్వరరావు రావు,ఎల్బీనగర్ ఏసీపీ ఏ. కృష్ణయ్య,వాస్విక్ ఫౌండేషన్ నిర్వాహకులు నరేష్ ప్రజాపతి,డివిజన్ ఇన్స్ పెక్టర్లు,ఎస్సై లు పాల్గొన్నారు.



# ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**ఆదిలాబాద్ మహా:** అందరూ సమైక్యంగా ఉంటేనే సమాజ పురోగతి సాధ్య పడుతుందని.. జర్నలిస్టులు ఐక్యంగా ఉంటూ సంఘ అభివృద్ధితో పాటు సమజాభివృద్ధికి తోడ్పాటు నందించాలని ఆదిలాబాద్ జిల్లా ట్రైనీ కలెక్టర్ సలోని చాబ్రా అన్నారు. మంగళవారం ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సభ్యులందరి సహకారంతో ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అన్నొజుల శ్రీనివాస్, అవునూరి దత్తాద్రి, ఉపాధ్యక్షులు కిరణ్, కోశాధికారి శ్రీనివాస్ ల కు ఆమె ధృవీకరణ పత్రాలు అందించారు. ఎన్నికల అధికారిగా ఏ. నవీన్ కుమార్ సహాయ ఎన్నికల అధికారిగా సంజయ్ వ్యవహరించారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ మీడియా ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తుందని ఆమె అన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని నూతన అధ్యక్షులు అన్నొజుల శ్రీనివాస్ అన్నారు. రానున్న రోజుల్లో క్లబ్ ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, ఎన్నో ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న ఇండ్ల స్థలాల కేటాయింపుకు కృషి చేస్తామని తెలిపారు. నూతన కార్యవర్గాన్ని పలువురు జర్నలిస్టులు సత్కరించి అభినందనలు తెలిపారు.

# గణేష్ ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు

## ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్ మహా :** జిల్లాలో బుధవారం నుండి 11 రోజులపాటు నిర్వహించనున్న గణపతి నవరాత్రి ఉత్సవాలకు జిల్లా పోలీస్ యంత్రాంగం పూర్తి సంసిద్ధంగా ఉందని, గణపతి నవరాత్రి ఉత్సవాలకు పటిష్టమైన పోలీసు బందోబస్తును జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసినట్టు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ముందుగా వినాయక చవితి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలందరూ కలిసిమెలిసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా రానున్న పండగలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. మంగళవారం పోలీసు ముఖ్య కార్యాలయం నందు సమావేశం ఏర్పాటు చేసి పోలీసు అధికారులకు దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలందరూ, గణపతి మండప సభ్యులు, గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసుల ద్వారా తెలియజేసిన సూచనలను తప్పకుండా పాటించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 600 మంది పోలీసు సిబ్బందితో గణపతి నవరాత్రి ఉత్సవాలకు బందోబస్తు నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రధానమైన పట్టణాలలో క్లస్టర్లు ,సెక్టార్లుగా విభజించి బందోబస్తు పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఆదిలాబాద్ పట్టణంలో ఆదిలాబాద్ వన్ టౌన్, టూ టౌన్, మావల పోలీస్ స్టేషన్ల పరిధిలో 11 సెక్టార్లుగా విభజించి బందోబస్తును రూపొందించినట్లు తెలిపారు. ఈ 11 సెక్టార్లలో ఉన్న ప్రాంతాలలోని గణపతి మండపాలను సిబ్బంది రెండు గ్రూపులుగా మూడు షిఫ్టుల్లో గస్తీ నిర్వహిస్తూ పర్యవేక్షిస్తారన్నారు. ప్రతి సెక్టార్ కి రిజర్వ్ ఎస్ఐ స్థాయి అధికారిని పర్యవేక్షించడానికి నియమించినట్టు తెలిపారు. మొత్తం ప్రాంతాన్ని నాలుగు క్లస్టర్లుగా విభజించి ఒక క్లస్టర్ కి ఇన్స్పెక్టర్ స్థాయి అధికారిని నియమించి బందోబస్తు చేపడుతామని తెలిపారు. ప్రతి గణపతి మండపాన్ని జియో ట్యాగ్ చేసి పర్యవేక్షిస్తామని తెలిపారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా 400 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా 24 గంటల పర్యవేక్షిణ జరుగుతుందన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న నిమజ్జనం ప్రదేశాలలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి మొదటి రోజు నుండే బందోబస్తు చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. ముఖ్యంగా పలు సమస్యాత్మక ప్రాంతాలలో శాశ్వతంగా 11 రోజులపాటు పికెట్స్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ముఖ్యంగా గణపతి మండపాల వద్ద మండప నిర్వహకులు పోలీసు సూచించినటువంటి సూచనలను పాటించాలని తెలిపారు. సాయంత్రం ఐదు నుండి 12 గంటల వరకు రిజర్వ్ బృందంతో ఫుట్ పెట్రోలింగ్ చేస్తూ గస్తీ నిర్వహిస్తారన్నారు. అదేవిధంగా గణపతి నిమజ్జనం ప్రదేశాలైన చాందా, పెన్ గంగా ప్రదేశాలలో మహిళా సిబ్బందిని కేటాయించి బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 24 గంటలు కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సిసిటీవీ కెమెరాలను పర్యవేక్షిస్తూ సిబ్బందిని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ముఖ్యంగా సోషల్ మీడియా నందు ఎలాంటి అసత్య ప్రచారాలు జరగకుండా సోషల్ మీడియా బృందం పర్యవేక్షిస్తుందని, ప్రజలను రెచ్చగొట్టేటువంటి అసత్యాలను ప్రచారం చేసిన వారిపై వాట్సాప్ గ్రూపు యజమానులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి పోతారం శ్రీనివాస్, పట్టణ సిఐలు పాల్గొన్నారు.



# ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలి

## జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్

**రంగారెడ్డి జిల్లా మహా:** స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ఎప్పుడు ఎన్నికలు వచ్చిన సంబంధిత ఎన్నికల నోడల్ అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా డిపిఓ, నోడల్ అధికారులు, ఎంపీడీవోలు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీఓలు తదితరులతో ముందస్తు ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... గ్రామాల వారీగా పోలింగ్ బూతులు, ఓటర్ లిస్టులు, పోలింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బందికి సంబంధించి అన్ని సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఓటర్ జాబితాను కూడా సిద్ధం చేసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం గణేష్ నిమజ్జనానికి సంబంధించి ఆయా మండలాల్లోని చెరువుల వద్ద తగిన ఏర్పాట్లు చేయాలని, నిమజ్జనం కొరకు గుర్తించిన చెరువులు, కుంటలు వద్ద భారీ కేడ్లు, క్రేన్లు అందుబాటులో ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్లకు, ఎంపీడీవోలకు తెలియజేశారు. తదుపరి వనమహోత్సవంలో భాగంగా మండలాల వారిగా ఇచ్చిన లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రజా పరిషత్ సిఈఓ కృష్ణారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి శ్రీలత, సంబంధిత నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూతో విద్యార్థి మృతి



**కొమురం భీం ఆసిఫాబాద్ మహా:** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండలం పంగిడి మాధర గ్రామానికి చెందిన 7వ తరగతి విద్యార్థి ఆత్రం అనురాగ్ డెంగ్యూ జ్వరంతో మృతి చెందాడు. సోమవారం రాత్రి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అతను కన్ను మూయడంతో గ్రామంలో విషాదం అలుముకుంది.స్థానికుల సమాచారం ప్రకారం, ఆత్రం అనురాగ్ పంగిడి మాధర గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్నాడు. గత 15వ తేదీన ఆకస్మాత్తుగా జ్వరంతో బాధపడడంతో స్థానిక ఏఎన్ఎం సహాయంతో తిర్యాణీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మూడు రోజుల పాటు చికిత్స అందించారు. అయితే పరిస్థితి మెరుగుపడకపోవడంతో అతన్ని మంచిర్యాల జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడ డెంగ్యూ పాజిటివ్‌గా నిర్ధారణ కావడంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.ఎంజీఎం ఆసుపత్రిలో వైద్యులు శ్రద్ధగా చికిత్స చేసినా, అనురాగ్ ఆరోగ్యం విషమించడంతో సోమవారం రాత్రి అతను కన్నుమూశాడు. చిన్నారి మరణంతో పంగిడి మాధర గ్రామంలో శోకసంద్రం నెలకొంది. చదువులో మంచి ప్రతిభ కలిగిన బాలుడిని కోల్పోయిన తల్లిదండ్రులు, బంధువులు కన్నీరుమున్నీరయ్యారు. గ్రామాల్లో డెంగ్యూ కేసులు పెరుగుతున్నాయని, ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని పారిశుద్ధ్య పనులు, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, దోమల నిర్మూలన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకూడదని విజ్ఞప్తి చేశారు.

### మిషన్ భగీరథ రాదు.. చేతిపంపు పని చేయదు

# దాహం తీరేదెలా..



**కుమురం భీం ఆసిఫాబాద్ మహా :** కాగజ్‌నగర్ మండలంలోని కోయవాగు గ్రామపంచాయతీ వార్డ్ నెంబర్-2 ప్రజలు గత నాలుగు నెలలుగా తాగునీటి సమస్యలతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలోని ఏకైక హ్యాండ్ పంప్ దెబ్బతిన్నప్పటికీ ఇప్పటికీ మరమ్మతులు చేపట్టకపోవడంతో మహిళలు మైళ్ల దూరం నడిచి దూర ప్రాంతాలనుంచి నీటిని తెచ్చుకోవాల్సి వస్తోంది. గ్రామంలో మిషన్ భగీరథ పైప్‌లైన్ ఉన్నప్పటికీ నీరు సక్రమంగా రావడంలేదు. గత కాంట్రాక్టర్ ఒక అడుగు కూడా తవ్వకుండానే పైప్ లైన్ వేసినందున నీరు సరైన ఒత్తిడితో రావడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పేరుకే మిషన్ భగీరథ, కానీ నీరు మాత్రం రావడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.హ్యాండ్ పంప్ మరమ్మతుల విషయంలో పంచాయతీ కార్యదర్శి, స్థానిక అధికారులకు పలుమార్లు సమాచారం ఇచ్చినప్పటికీ ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడం ప్రజల నిరాశకు దారితీసింది. ఇకనైనా అధికారులు తక్షణమే సమస్య పరిష్కరించి గ్రామానికి తాగునీటిని అందించాలని వారు కోరుతున్నారు. తమ నీటి సమస్యలు పరిష్కరించకపోతే వార్డ్ నెంబర్-2 మహిళలంతా ఏకమై నిరసనకు దిగేందుకు సిద్ధమవుతున్నట్లు వెల్లడించారు. తాగునీటి సమస్యతో పాటు పారిశుద్ధ్య పరిరక్షణలోనూ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామంలో కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లకపోవడం, చెత్త సకాలంలో తొలగించకపోవడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



# హనుమాన్ హీరో కొత్త మూవీ..

బాలనటుడిగా కెరీర్ మొదలుపెట్టి.. హీరోగా 'హనుమాన్'తో పాన్ ఇండియా గుర్తింపు తెచ్చుకున్న తేజా సజ్జా.. ఇప్పుడు 'మిరాయ్'తో రాబోతున్నాడు. ఇది సూపర్ హీరో తరహా సినిమానే. చాన్నాళ్లుగా వాయిదాలు పడుతూ వచ్చింది. ఫైనల్‌గా సెప్టెంబరు తొలివారం రిలీజ్ పెట్టుకున్నారు. ఇప్పుడు మరోసారి వాయిదా పడిందని చెబుతూ కొత్త రిలీజ్ డేట్ ప్రకటించారు. తేజా సజ్జా హీరోగా నటిస్తుండగా.. మంచు మనోజ్ విలన్‌గా చేస్తున్నాడు. రితికా నాయక్ హీరోయిన్. కార్తీక్ ఘట్టమనేని దర్శకుడు. పీపుల్స్ మీడియా సంస్థ భారీ బడ్జెట్‌తో నిర్మించింది. ఈ చిత్రాన్ని తొలుత సెప్టెంబరు 5న రిలీజ్ చేయాలనుకున్నారు. మరి ఏమైందో ఏమో గానీ వారం ఆలస్యంగా అంటే సెప్టెంబరు 12న థియేటర్లలో తీసుకురానున్నట్లు ఇప్పుడు కొత్త పోస్టర్ వదిలారు. అలానే ఈనెల 28న ట్రైలర్ రిలీజ్ చేస్తామని ప్రకటించారు. ఈ సినిమా విడుదలకు ముందే పీపుల్స్ మీడియా సంస్థలో తేజా సజ్జా మరో చిత్రానికి కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు. రీసెంట్‌గానే ఆ ప్రకటన కూడా వచ్చింది. అయితే అది 'జాంబీరెడ్డి' సీక్వెల్ అని సోషల్ మీడియాలో టాక్ నడుస్తోంది.

# స్నేహం.. లక్ష్యం

ఇద్దరు స్నేహితుల సాహసోపేతమైన ప్రయాణం, కొత్త సంస్థ ఏర్పాటులో వారు ఎదురొన్న సవాళ్ల నేపథ్యంతో సాగే వెబ్‌సిరీస్ 'డు యూ వనా పార్ట్‌నర్'. ఈ న్యూ ఏజ్ కామెడీ డ్రామా సిరీస్‌లో తమన్నా, డయానా పెంటీ ఫ్రెండ్స్‌గా నటించారు. నిషాంత్ నాయక్, గంగోపాధ్యయ ఈ సిరీస్‌ను డైరెక్ట్ చేశారు. కరణ్ జోహార్, అదార్ పూనావాలా, అపూర్వ మెహతా నిర్మించారు. ఈ సిరీస్ సెప్టెంబరు 12 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానున్నట్లు వెల్లడించి, ఫస్ట్‌లుక్‌ను రిలీజ్ చేశారు మేకర్స్. "శిఖా (తమన్నా పాత్ర), అనహిత (డయానా పెంటీ) అనే ఇద్దరు మహిళలు కలిసి ఓ ఆల్కహాల్ బ్రాండ్ స్టార్టప్‌ను మొదలు పెట్టాలనుకుంటారు. పురుషాధిక్యత అధికంగా ఉండే ఈ రంగంలో వారిద్దరూ తమ లక్ష్యాలను ఎలా సాధించారు? ఈ క్రమంలో వారు ఎదుర్కొన్న సవాళ్లు ఏంటి? వంటి అంశాల నేపథ్యంతో ఈ సిరీస్ సాగుతుంది" అని మేకర్స్ తెలిపారు.





# అల్లు అర్జున్‌తో హాలీవుడ్ పవర్ హౌస్



అల్లు అర్జున్ సినిమా అంతర్జాతీయ స్థాయిలో తెరకెక్కబోతుంది. ఈమేరకు దర్శకుడు అట్లీ అందుకు సంబంధించిన ప్రణాళికలతో అడుగులు వేస్తున్నాడు. ప్రస్తుతం AA22XA6 పేరుతో ఈ చిత్రం ముంబైలో షూటింగ్ జరుపుకుంటుంది. అత్యంత భారీ బడ్జెట్‌తో సన్‌పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా కోసం కొత్త టెక్నాలజీలను ఉపయోగిస్తున్నామని దర్శకుడు ఇప్పటికే వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్‌ను కేవలం ఇండియాకే పరిమితం కాకుండా హాలీవుడ్‌కు కూడా పరిచయం చేసేందుకు ప్రముఖ మార్కెటింగ్ సంస్థతో భాగస్వామ్యం అయింది. అల్లు అర్జున్ సినిమా విజువల్ ఎఫెక్ట్స్ కోసం హాలీవుడ్‌కి చెందిన స్పెక్ట్రల్ మోషన్ సంస్థ ఇప్పటికే పనిచేస్తుంది. ఆపై హాలీవుడ్ చిత్రాలకి పనిచేసిన పలువురు సాంకేతిక నిపుణులు ఈ చిత్రం కోసం వర్క్ చేస్తున్నారు. అయితే, అంతర్జాతీయ స్థాయిలో ఈ చిత్రాన్ని మార్కెట్ చేయడానికి హాలీవుడ్ స్టూడియోతో కూడా ఈ మూవీ టీమ్ కనెక్ట్ అయింది. హాలీవుడ్ ప్రముఖ మార్కెటింగ్ ఏజెన్సీ కనెక్ట్ మాబ్ సీన్(Connekkt Mob Scene) బన్నీ సినిమా కోసం పనిచేయనుంది. రెండు దశాబ్దాలకు పైగా ఈ సంస్థ అనేక బ్లాక్‌బస్టర్ చిత్రాలకు పవర్ హౌస్‌లా పనిచేసింది. ఇప్పుడు అల్లు అర్జున్ కోసం ఆ టీమ్ పనిచేయనుంది. ఈ ఏజెన్సీకి చెందిన ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ క్రియేటివ్ కంటెంట్ 'అలెగ్జాండ్రా ఈ. విస్కోంటి' తొలిసారి ఇండియాకు వచ్చారు. ముంబైలో అల్లు అర్జున్, అట్లీని ఆమె కలుసుకున్నారు. ఈ చిత్రాన్ని గ్లోబల్ స్టాండర్డ్స్‌తో ప్రమోషన్ స్ట్రాటజీని సిద్ధం చేసేందుకు ప్లాన్ రెడీ చేసినట్లు తెలుస్తోంది. అవతార్, డ్యూన్, ఫాస్ట్ అండ్ ఫ్యూరియస్, జురాసిక్ వరల్డ్, బార్బీ వంటి దిగ్గజ చిత్రాల కోసం ఆమె పనిచేశారు. AA22 చిత్రానికి మార్కెటింగ్ పరంగా ఆమె టీమ్ పనిచేయనుంది. అది గేమ్‌ఛేంజర్ అవుతుందని ఇండస్ట్రీ వర్గాలు తెలుపుతున్నాయి. హాలీవుడ్ చిత్రాలకు పవర్ హౌస్‌లా అలెగ్జాండ్రా పనిచేస్తుందని ఆమెకు పేరు ఉంది. దీంతో అల్లు అర్జున్ నటించే ఈ సినిమా హాలీవుడ్‌లో విడుదల కావాడం ఖాయం అని చెప్పొచ్చు.




# వినాయక చవితికి దూరంగా శిల్పా శెట్టి..

బాలీవుడ్ భామ శిల్పా శెట్టి అభిమానులకు బ్యాడ్ న్యూస్ చెప్పింది. ఈ ఏడాది వినాయక చవితి వేడుకలకు దూరంగా ఉంటున్నట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. ప్రతి ఏడాది గ్రాండ్‌గా సెలబ్రేట్ ఈ పండుగను జరుపుకోవడం లేదని తెలిపింది. తమ కుటుంబంలో ఒకరి వియోగం కారణంగా వేడుకలకు దూరంగా ఉంటున్నట్లు వెల్లడించింది. శిల్ప తన ఇన్‌స్టాగ్రామ్‌లో రాస్తూ.. "ప్రియమైన స్నేహితులారా బాధతో ఈ విషయాన్ని పంచుకుంటున్నా. మా కుటుంబంలో ఒకరి వియోగం కారణంగా ఈ సంవత్సరం మేము మా గణపతి వేడుకలను నిర్వహించుకోవడం లేదు. ఈ విషయాన్ని మీకు తెలియజేయడానికి మేము చింతిస్తున్నాం. మా సంప్రదాయం ప్రకారం 13 రోజుల పాటు సంతాప దినాలను పాటించాలి. అందుకే పండుగలు, ఉత్సవాలకు దూరంగా ఉంటాం.' అంటూ పోస్ట్ చేసింది.

**శిల్పా శెట్టి కెరీర్..**

ఇక శిల్పా శెట్టి కెరీర్ విషయానికొస్తే ప్రస్తుతం డ్యాన్స్ రియాలిటీ షో సూపర్ డాన్సర్ సీజన్ 5 లో న్యాయనిర్ణేతగా వ్యవహరిస్తోంది. ఆమె చివరిసారిగా అమిత్ సాధ్, దిల్నాజ్ ఇరానీ, కుషా కపిల, పవ్లీన్ గుజ్రాల్ నటించిన సుఖీ చిత్రంలో కనిపించింది. ప్రస్తుతం శిల్పా శెట్టి కెడి: ది డెవిల్ అనే కన్నడ చిత్రంలో నటించింది. ఈ మూవీతో దాదాపు 18 సంవత్సరాల తర్వాత కన్నడలో రీ ఎంట్రీ ఇస్తోంది. ఈ మూవీలో సత్యవతి పాత్రలో అలరించనుంది. ఈ చిత్రంలో ధ్రువ సర్జాతో పాటు సంజయ్ దత్, వి. రవిచంద్రన్, రమేష్ అరవింద్, నోరా ఫతేహి కీలక పాత్రలు పోషించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com